లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్:
కె. శ్యామ్ రీజనల్ మేనేజర్, సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో అడుగిడిన నేపథ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగు దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
కె. శ్యామ్ రీజనల్ మేనేజర్, సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:361 మంగళవారం 24-2-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## కల్తీపాల మృతుల కుటుంబాలకు
# రూ.10 లక్షల చొప్పున పరిహారం

– శాసనసభలో ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు – నివేదిక రాగానే బాధ్యుడిపై కఠిన చర్యలు తీసుకుంటామన్న ముఖ్యమంత్రి



**అమరావతి, ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్:**
రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్‌లో కల్తీపాల వినియోగంతో మృత్యువాత పడిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. రాజమహేంద్రవరంలో జరిగిన ఈ ఘటనపై శాసన సభలో మాట్లాడిన సీఎం...బాధిత కుటుంబాలకు పరిహారాన్ని ప్రకటించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని తెలిపారు. మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

**కల్తీపాల ఘటన చాలా బాధాకరం**

శాసన సభలో రాజమహేంద్రవరం ఘటనపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'రాజమహేంద్రవరం ఘటనలోని బాధితులు వాంతులు, కడుపునొప్పి, డయాలసిస్ సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. క్లీనికల్ పరీక్షల్లో రక్తంలో యూరియా, సీరమ్ క్రియాటినిన్ స్థాయి



పెరిగినట్లు వైద్యులు గుర్తించారు. కోరుకొండ మండలం, నరసాపురం గ్రామంలో వరలక్ష్మీ మిల్క్ డెయిరీ 106 కుటుంబాలకు రోజూ పాల సరఫరా చేస్తోంది. ఈ డెయిరీ నుంచి వచ్చిన పాలను తాగి అనారోగ్యం పాలయ్యారని అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనలో నలుగురు చనిపోయారు. ఇద్దరు వెంటిలేటర్‌పై ఉన్నారు. మరో 8 మంది చికిత్స పొందుతున్నారు. మృతుల్లో ముగ్గురు 70 ఏళ్లకు పైబడిన వారు, ఒకరు 58 ఏళ్ల వయసు వారు ఉన్నారు. బాధితుల నుంచి నమూనాలను తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం ల్యాబ్స్‌కు పరీక్షల కోసం పంపించాం. డెయిరీ నిర్వాహకుడు అద్దాల గణేశ్వరరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. కాసులకు కక్కుర్తి పడి ఈ కల్తీ వ్యవహారానికి పాల్పడితే సీరియస్‌గా తీసుకుంటాం. విచారణ అనంతరం దోషులపై చర్యలు తీసకుంటాం. రాష్ట్రంలో ఎవరైనా కల్తీకి పాల్పడినా, ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించినా ప్రభుత్వం ఉదాసీనంగా ఉండదు...అత్యంత కఠినంగా వ్యవహరిస్తాం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**అసెంబ్లీలోని ఛాంబర్‌లో సమీక్ష**

రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్ ప్రాంతాల్లో పాల వినియోగంతో స్థానికులు అస్వస్థతకు గురవడం, పలువురు మరణించారన్న ఘటన తెలియగానే ఉదయమే ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్య శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమీక్షించి ఘటనకు గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్యసాయంపై ఆరా తీశారు. చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. పాలు వినియోగించిన కుటుంబాల్లోని 75 మంది నుంచి శాంపిల్స్ సేకరించామని, మిగిలిన వారందరి నుంచి కూడా నమూనాలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తక్షణమే రాజమహేంద్రవరం వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై మరోసారి అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, అధికారులతో మధ్యాహ్నం సీఎం చంద్రబాబు సమీక్షించారు.

## రాష్ట్రపతి భవన్‌లో చక్రవర్తి రాజగోపాలాచారి
## విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




**న్యూ ఢిల్లీ నుంచి:**
భారతదేశ జాతీయ చిహ్నాలను గౌరవించడం మరియు వలసవాద యుగం వారసత్వాలను తుడిచిపెట్టడం లక్ష్యంగా ఒక ప్రతీకాత్మక అడుగుగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో చక్రవర్తి రాజగోపాలాచారి విగ్రహాన్ని ఆవిష్కరించారు.అశోక్ మండపం సమీపంలోని గ్రాండ్ ఓపెన్ మెట్ల వద్ద ఏర్పాటు చేసిన ఈ ప్రతిమ బ్రిటిష్ ఆర్కిటెక్ట్ ఎడ్విన్ లుటియెన్స్ విగ్రహాన్ని భర్తీ చేస్తుంది. ఠ పై ఒక పోస్ట్‌లో, వలసవాద మనస్తత్వం యొక్క అవశేషాలను తొలగించడానికి మరియు భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని మరియు దేశానికి విశిష్ట సేవ చేసిన నాయకుల సహకారాన్ని స్వీకరించడానికి జరుగుతున్న ప్రయత్నాలలో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు అధ్యక్షుడు అన్నారు.రాజాజీగా ప్రసిద్ధి చెందిన రాజగోపాలాచారి స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి మరియు ఏకైక భారతీయ గవర్నర్ జనరల్. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, రాజాజీ ప్రభుత్వ గృహంలోకి – ఇప్పుడు రాష్ట్రపతి భవన్ – మారినప్పుడు తన గదిలో రామకృష్ణ పరమహంస మరియు మహాత్మా గాంధీ చిత్రపటాలను ఉంచారని, భారతదేశం అధికారికంగా డొమినియన్‌గా ఉన్నప్పుడు



కూడా స్వరాజ్ స్ఫూర్తికి ప్రతీక అని ఆమె గుర్తు చేసుకున్నారు. ఈ సంజ్ఞను "మానసిక వలసరాజ్యాల నిర్మూలన"కు తొలి ఉదాహరణగా ఆమె అభివర్ణించారు మరియు భారతదేశ వారసత్వాన్ని గర్వించేందుకు జాతీయ ప్రయత్నాలను ఆయన ఆదర్శాలు ప్రేరేపిస్తూనే ఉన్నాయని అన్నారు.ఆవిష్కరణ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో పాటు పలువురు కేంద్రమంత్రులు జగత్ ప్రకాష్ నడ్డా, సుబ్రహ్మణ్యం జైశంకర్, ధర్మేంద్ర ప్రధాన్, గజేంద్ర సింగ్ షెకావత్, ఎల్.మురుగన్, రాజాజీ కుటుంబ సభ్యులు హాజరయ్యారు.'రాజాజీ ఉత్సవ్' అనే స్మారక కార్యక్రమాలలో భాగంగా, రాజగోపాలాచారి జీవితం మరియు కృషిని ప్రదర్శించే ప్రదర్శన ఫిబ్రవరి 24 నుండి మార్చి 1 వరకు రాష్ట్రపతి భవన్‌లో జరుగుతుంది.

## సోషల్ మీడియా పై అసెంబ్లీలో చర్చ


– ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలిస్తున్నాం
– 20 నెలల్లో 1384 కేసులు నమోదు.. హోం మంత్రి.

**అమరావతి, ఫిబ్రవరి 23:–లక్ష్యం న్యూస్:**
సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాల నియంత్రణపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు హోంమంత్రి అనిత సమాధానం ఇచ్చారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాల కట్టడికి మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటివరకు ఉపసంఘం రెండుసార్లు సమావేశమై వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న చర్యలను సమీక్షించినట్లు చెప్పారు. మన రాష్ట్రంలో ఎలాంటి చర్యలు తీసుకుంటే సమర్థవంతంగా ఉంటాయన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.విద్వేషపూరిత, అసభ్య పోస్టుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం



చేశారు.రాష్ట్రంలో ఇప్పటివరకు సోషల్ మీడియా పోస్టులపై 1,384 కేసులు నమోదు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఇందులో 1,067 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.తప్పుడు ప్రచారాల కట్టడికి కొత్త చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులు సోషల్ మీడియా వినియోగించకుండా చట్టం తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు.

## ఖైదీలకు క్షమాభిక్షపై ప్రభుత్వం సానుకూలం: హోం మంత్రి



**అమరావతి, ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్:**
జైలులోని ఖైదీలకు క్షమాభిక్ష విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సోమవారం 8వ రోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జైళ్లు, సంస్కరణల చట్టం సవరణపై బిల్లును అసెంబ్లీలో హోంమంత్రి అనిత ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. ఖైదీల సంస్కరణల కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కేంద్రం తెచ్చిన చట్టం మేరకు ఇక్కడ కూడా సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. ఖైదీలు జైలులో ఉండి చదువుకునేలా అవకాశాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు.ఖైదీల్లో పరివర్తన తీసుకురావటం కోసం చట్టంలో మార్పులు తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా ఖైదీల పిల్లల కోసం జైలులో ప్రత్యేకంగా అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఖైదీల నేరచరిత్ర, ప్రవర్తన ఆధారంగా కేటగిరీలుగా విభజిస్తామని పేర్కొన్నారు. ఖైదీలు మారేందుకు, మానసిక పరివర్తన తెచ్చేలా ఓపెన్ ఎయిర్ జైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఖైదీలు.. వ్యవసాయంతో పాటు ఇతర వృత్తులు నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు

## 'మేక్ ఇన్ ఇండియా' తో ఉద్యోగాలు..

న్యూ ఢిల్లీ నుంచి:
లక్షలాది ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించిన 'మేక్ ఇన్ ఇండియా' చొరవ కింద మహిళలు అతిపెద్ద లబ్ధిదారులుగా ఉన్నారని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సోమవారం నాడు అన్నారు.'మేక్ ఇన్ ఇండియా' చొరవ అపూర్వమైన స్థాయిలో ఉద్యోగాలను సృష్టించిందని మరియు నైపుణ్యాలను అందించిందని ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.ఈ పథకం కింద ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల కింద ప్రభుత్వం రూ.28,748 కోట్లను పంపిణీ చేసిందని ప్రకటనలో తెలిపింది.

# ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి
## సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు

**– పేదరికం లేని సమాజమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం**
**– కూటమి పాలనలో పేద విద్యార్థుల అభ్యున్నతికి పెద్ద మొత్తంలో నిధులు**
**– మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**అమరావతి, ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్:**
పేదరికం లేని సమాజమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని, షెడ్యూల్ కులాల అభివృద్ధి, సంక్షేమం కోసం 2026-27 బడ్జెట్ లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా మంత్రి డివీస్ బీవీ స్వామి మాట్లాడుతూ... షెడ్యూల్ కులాల ప్రజల విద్యా, పురోగతి, సామాజిక, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం, వారి హక్కుల కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ ఏడాది బడ్జెట్ లో రూ.11,118 కోట్లు సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయించాం. ఎస్సీసబ్ ప్లాన్ కింద రూ. 20,643.57 కోట్ల రూపాయల్ని కేటాయించడం జరిగింది. ఇది గతేడాది కంటే రూ. 362.65 కోట్లు ఎక్కువ. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు వినియోగంపై రెగ్యులర్ గా నోడల్ ఏజెన్సీ సమావేశాలు నిర్వహిస్తున్నాం. వసతి గృహాల నిర్మాణాలకు రూ.581 కోట్లు, ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల కింద రూ. 389 కోట్లు, పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాల కింద 3,23 కోట్లు, ఉచిత విద్యుత్ కి రూ. 300 కోట్లు, ఆదర్శ గ్రామీణ యోజనకు రూ. 185 కోట్లు, అత్యాచార బాధితులకు ఆర్థిక సాయం కోసం రూ. 90 కోట్లు, హాస్టల్ భవన నిర్మాణాలకు రూ. 64 కోట్లు, కులాంతర వివాహ పథకానికి రూ.13.95 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. పేద పిల్లల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపడాలి, వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలి అనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మెదట్లోనే రూ.143 కోట్లతో 783 హాస్టళ్లకు మరమ్మతులు చేయిటం జరిగింది. రూ. 55 కోట్లతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా అదనపు టాయిలెట్లను ఏర్పాటు చేశాం. రూ. 60 కోట్లు సాస్కి నిధులతో ఆర్వో ప్లాంట్లు, మస్కిటో నెట్ లు ఏర్పాటు చేశాం. 2025-26 బడ్జెట్ లో సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు రూ. 365 కోట్లు ఖర్చు చేశాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ ఖర్చు పెట్టలేదు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఉమ్మడి జిల్లాకొక వైద్యాకారిని నియమించాం.అనారోగ్యం పాలైన విద్యార్థులకు ప్రత్యేక చొరవతో కార్పోరేట్ వైద్యం అందిస్తున్నాం. తీవ్ర అనారోగ్యానికి గురైన పలువురు విద్యార్థులకు సీఎం




చంద్రబాబు నాయుడు సీఎం.ఆర్.ఎఫ్ నిదులిచ్చి ప్రాణాలు కాపాడారు. 150 మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ భాషలో ఉచిత శిక్షణ ఇస్తున్నాం, శిక్షణ అనంతరం వారికి జర్మనీలో ఉపాధి కల్పిస్తాం. 340 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్దులకు ఉచిత సివిల్స్ కోచింగ్ ఇస్తున్నాం. 140 మందికి ఎస్సెస్సీ, ఆర్.ఆర్.బీ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నాం. డీఎస్సీ ఉచిత కోచింగ్ వల్ల 300 మంది టీచర్ ఉద్యోగాలు సాధించారు. అంబేద్కర్ గురుకులాల విద్యార్దులు గతేడాది ఐఐటీ నీట్ లో 57 మంది సీట్లు సాధించారు. ముఖ్యమంత్రి సూచన మేరకు ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుంచి 10 కి పెంచాం, ఈ ఏడాది 161 విద్యార్దులు జేఈఈ మెయిన్స్ లో అర్హత సాధించారు. పీఎం అజయ్, డి.ఎమ్ ఎఫ్ నిధులు రూ.104 కోట్లతో 30 హాస్టళ్లు నిర్మిస్తున్నాం. వైసీసీ హయాంలో నిర్వీర్యమైన లిడ్ క్యాప్ ని పునరుద్దరిస్తున్నాం. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం యడవల్లి, కృష్ణా జిల్లా జీ కొండూరులో రూ. 11.5 కోట్లతో ఫుట్ వేర్ మ్యానుఫ్యాక్షరింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. చెప్పిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేశాం. డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వర్తింపచేశాం, కొటక్ మహీంద్ర , తిరుపతి తలార్ యూనివర్సిటీ సహకారంతో అంబేద్కర్ గురుకులాల్లో వంట మనుషులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. అన్ని పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం అమలు చేస్తున్నాం. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని గురుకులాల్లో పంక్షనరీ లిటరసీ అండ్ న్యూమరసీ గ్రేడింగ్ విధానం తీసుకొస్తాం. దురదృష్టవశాత్తు అనారోగ్యంతో చనిపోయిన విద్యార్దుల కుటుంబాలకు సాంత్వన పథకంతో ఆర్థికంగా సాయం చేస్తున్నాం. ఎస్సి కాలనీల్లో స్మశాన వాటికల నిర్మాణానికి చర్యలు చేపడతాం. ఎస్సిల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## రాజమండ్రి లో కల్తిపాలు ఘటన
# తీవ్రగ్ర్భాంతి వ్యక్తం చేసిన వైఎస్ జగన్

తాడేపల్లి.లక్ష్యం న్యూస్:
తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఇప్పటికే నలుగురు మృతి చెందడం, మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆహార భద్రతపై నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకే ముప్పు ఏర్పడిందని, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందేలా చూడాలని, వారి ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆయన కోరారు. వైద్య ఆరోగ్యశాఖ ఈ ఘటనపై తక్షణమే దృష్టి సారించి, బాధితులకు సమగ్ర వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నిపుణుల బృందాలను నియమించాలని వైయస్ జగన్ సూచించారు.

## సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ - మంత్రి రవి కుమార్

(అద్దంకి) ప్రకాశం బ్యూరో ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్:
పేదల విద్య వైద్యం ఆరోగ్యం పై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని పుట్ట వారి పాలెం అతిథి గృహంలో 85 మందికి సీఎం సహాయనిధి నుండి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలులో ఏపీ దేశానికి రోల్ మోడల్ గా నిలిచిందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో విజ్ఞతతో నేర్పుతో సంక్షేమ పథకాలకు ఎటువంటి అంతరాయం లేకుండా నిరవధికంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దక్కుతుందన్నారు. గత పాలనలో గాడి తప్పిన ప్రభుత్వ పనితీరును, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్న విధానం నలుగురికి ఆదర్శం అన్నారు.



విద్యుత్ బిల్లులు పెంచకుండా నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు. రానున్న వేసవిలో విద్యుత్ వాడకం డిమాండ్ ను తట్టుకునేలా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలా చేయాలని ఇప్పటికే వారిని ఆదేశించినట్లు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కారు ప్రజల మన్నలను చూరగొందని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్థాయి, గ్రామస్థాయి, టిడిపి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 24-2-2026

# సంపాదకీయం

## కమలమే..ఎగువ సభలోనూ..

దేశంలో 12 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ బలం ఏటేటా పెరుగుతోంది. అయితే రాజ్యసభలో ఇప్పటికీ బీజేపీకి సొంతంగా పూర్తిస్థాయి బలం లేదు. దీంతో మిత్రపక్షాల మద్దతుతో బిల్లులు పాస్ చేయించుకుంటోంది. అయితే ఈ ఏడాది చివరి నాటికి బీజేపీ పూర్తిస్థాయి బలం సాధించే అవకాశం ఉంది. ఇదే సమయంలో మార్చి 31 నాటికి రాజ్యసభ నుంచి మూడు ప్రాంతీయ పార్టీలు ప్రాతినిధ్యం కోల్పోనున్నాయి. మరో నాలుగైదేళ్లు మళ్లీ అడుగుపెట్టే అవకాశం కూడా లేదు.మార్చి 31 వరకు 37 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి, ఇందులో మహారాష్ట్ర (7), తమిళనాడు (6), బీహార్ (5), పశ్చిమబెంగాల్ (5), ఒడిశా (4), అస్సాం (3), తెలంగాణ?ఛత్తీస్‌గఢ్?హర్యాణ (పోలు 2), హిమాచల్ ప్రదేశ్ (1) రాష్ట్రాలు కీలకం. తెలంగాణలో కాంగ్రెస్ 2, హిమాచల్‌లో 1 సీటు ఆకలింటుంది, మిగతావి ఎన్డీఏకు దక్కే అవకాశం ఉంది. ఇప్పటికే వైసీపీకి రాజ్యసభలో గట్టి ఎదురుదెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. గతంలో నలుగురు ఎంపీలు పార్టీకి రాజీనామా చేయడంతో వైసీపీ బలం భారీగా తగ్గింది. ఇప్పుడు ముగ్గురు సభ్యులు పదవీ విరమణ చేయడంతో వైసీపీ రాజ్యసభ బలం నాలుగుకు పడిపోయే పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు ఏపీ నుంచి రాజ్యసభలో ఆధిపత్యం చూపిన వైసీపీకి ఇది గణనీయమైన మార్పుగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ఇదే సమయంలో టీడీపీ?జనసేన ?బీజేపీ కూటమి కు పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ సీట్లు కూటమికే దక్కే అవకాశాలు దాదాపు ఖరారైనట్లు సమాచారం. అసెంబ్లీలో ఉన్న సంఖ్యాబలం కారణంగా ఈ సీట్లపై కూటమికి పూర్తి ఆధిక్యం ఉంది. దీంతో ఏపీ నుంచి రాజ్యసభలో కూటమి బలం ఏడు వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.రాజ్యసభకు కూటమి తరపున టికెట్లు ఎవరికి దక్కుతాయన్న అంశంపై ఇప్పటికే లోపల పోటీ మొదలైనట్లు తెలుస్తోంది. టీడీపీ , జనసేన , బీజేపీల నుంచి ఆశావహులు ఎక్కువగా ఉండటంతో అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. అయితే ఎవరు పోటీ చేసినా ఎంపీలు మాత్రం కూటమి నుంచే వెళ్లడం ఖాయమని రాజకీయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.జాతీయ స్థాయిలో కూడా పలువురు సీనియర్ నేతలు ఈ ఏడాది రిటైర్ అవుతున్నప్పటికీ, ఏపీ రాజకీయాలపై వాటి ప్రభావం పరిమితంగానే ఉంటుందని అంటున్నారు. అయితే బీజేపీ ఎన్డీయే ) అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఎక్కువగా ఉండటంతో రాజ్యసభలో వారి బలం పెరిగే అవకాశం ఉంది. దాని ప్రభావం పరోక్షంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపైనా కనిపించే సూచనలు ఉన్నాయి.మొత్తంగా చూస్తే, ఈ ఏడాది రాజ్యసభ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ దిశను కొత్త మలుపు తిప్పే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వైసీపీకి బలం తగ్గడం, కూటమికి ఆధిక్యం పెరగడం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణలకు దారి తీస్తుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఆర్‌జేడీ, యూబీటీ, ఎన్‌సీపీ పూర్తిగా రాజ్యసభలో లేకుండా పోతాయి. ఆర్‌జేడీ బిహార్ సీటు, యూబీటీ ప్రియాంక చతుర్వేది, ఎన్‌సీపీ అజిత్ పవార్‌వర్గ సీటు కోల్పోతాయి. ఉపేంద్రగోస్వామి పదవీ ముగింపు తర్వాత బీజేపీతో సంబంధాలు పునరుద్ధరించుకుంటున్నారు,మహారాష్ట్రలో, అధికార మహాయుతి కూటమిలో సీట్ల భాగస్వామ్యం కీలకం అవుతుంది, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన మరియు సునేత్రా పవార్ నేతృత్వంలోని  వర్గం మధ్య చర్చలు ఫలితాలను నిర్ణయిస్తాయని భావిస్తున్నారు. బీహార్‌లో, లోక్ జనశక్తి పార్టీ నాయకుడు చిరాగ్ పాశ్వాన్ పెరుగుతున్న ప్రభావం కూడా తుది అంకగణితంలో ఒక అంశంగా మారే అవకాశం ఉంది.ప్రతిపక్షాలకు మహారాష్ట్ర ఒక సవాలుగా ఉంటుంది, శరద్ పవార్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలోని ఆయన వర్గం నుండి ఫౌజియా ఖాన్, శివసేన నుండి ప్రియాంక చతుర్వేది, కాంగ్రెస్ నుండి రజనీ పాటిల్ వంటి ప్రముఖ నాయకులు తమను ఎన్నుకుంటారని ఆశిస్తున్నారు. ఒకే ఒక అభ్యర్థికి మాత్రమే గెలిచే అవకాశం ఉంది మరియు ఖచ్చితమైన సీటు కోసం పోటీ తీవ్రంగా ఉంటుంది.ఈసారి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయనని శరద్ పవార్ గతంలో చెప్పినప్పటికీ, ఇప్పుడు ఆయన పోటీ చేయాలని ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఇండియా అలయన్స్ కు రెండో నిరాశ బీహార్ నుంచి ఎదురయ్యే అవకాశం ఉంది, అక్కడ కూడా ఒకే అభ్యర్థి గెలవగలరు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాల దారుణమైన ప్రదర్శన తర్వాత, వారు మరో రెండు స్థానాలను కోల్పోయే అవకాశం ఉంది.మూడు సీట్లు ఖాళీగా ఉన్న అస్సాం మరియు నాలుగు సీట్లకు ఎన్నికలు జరిగే ఒడిశాతో సహా అనేక ఇతర రాష్ట్రాలలో కూడా బిజెపి స్పష్టమైన ఆధిక్యాన్ని కలిగి ఉంది.హర్యానా  ఛత్తీస్‌గఢ్‌లలో కూడా ఆ పార్టీ అనుకూలమైన స్థితిలో ఉంది, అక్కడ రెండు స్థానాలు చొప్పున గెలుచుకోనున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో, బిజెపి కనీసం ఒక స్థానాన్ని గెలుచుకుంటుందని భావిస్తున్నారు, అయితే తమిళనాడులో ప్రస్తుత బ్యాలెన్స్ మారదు.భారత కూటమికి తమిళనాడు మరియు పశ్చిమ బెంగాల్ నుండి మాత్రమే ఉపశమనం లభిస్తుంది. తమిళనాడులో, వారు గరిష్ట సంఖ్యలో సీట్లు పొందుతారని భావిస్తున్నారు.తమిళనాడులోని ఆరు సీట్లలో నాలుగు డీఎంకేకు, పశ్చిమ బెంగాల్‌లోని ఐదు సీట్లలో నాలుగు తృణమూల్ కాంగ్రెస్‌కు వెళ్తాయి. తెలంగాణలోని రెండు స్థానాలను, ఛత్తీస్‌గఢ్ మరియు హర్యానాలలో ఒక్కొక్క స్థానాన్ని, హిమాచల్ ప్రదేశ్ నుండి ఒకే ఒక స్థానాన్ని కాంగ్రెస్ నిలుపుకుంటుంది.245 మంది సభ్యులున్న ఎగువ సభలో ప్రతిపక్షానికి 79 మంది ఎంపీలు ఉన్నారు -- కాంగ్రెస్ నుండి 27 మంది, తృణమూల్ కాంగ్రెస్ నుండి 12 మంది, డిఎంకె నుండి 10 మంది, ఆర్జెడి నుండి 5 మంది, సమాజ్ వాదీ పార్టీ మరియు సిపిఎం నుండి 4 మంది, మరియు ఇతర ప్రతిపక్ష పార్టీల నుండి ఎంపీలు ఉన్నారు. ప్రస్తుత పరిస్థితిలో, ఇండియా అలయన్స్ నుండి గరిష్టంగా 14 మంది అభ్యర్థులు గెలవగలరు.ఇది మొదటిసారి ప్రధాన విపక్షాలకు 'జీరో ఎంపీలు' స్థితిని తెచ్చిపెడుతుంది.నీరజ్ దాంగీ, అభిషేక్ సింఘ్వీ, మల్లికార్జున ఖర్గే, దిగ్విజయ్ సింగ్ పదవీలు ముగుస్తున్నాయి. ఎమ్మెల్యే బలం లేకపోవడంతోమళ్లీ ఎంపిక అసాధ్యం. ఖర్గేకు మరో అవకాశం ఉండవచ్చు. కానీ దాంగీ రాజస్థాన్ లేదా హిమాచల్ అవకాశాలు మాత్రం అనిశ్చితంగా ఉన్నాయి, ఇది వారి రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది.తమిళనాడులో డీఎంకే, పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ బలం కొనసాగినా, మిగతా రాష్ట్రాల్లో బీజేపీ?మిత్రాలు ఆధిక్యం సాధిస్తాయి. అసెంబ్లీ ఎన్నికలు జరగకపోతే ప్రతిపక్షాలు రాజ్యసభలో బలహీనపడతాయి, ఇది బీజేపీకి చట్టాల ఆమోదంలో స్వేచ్ఛను ఇస్తుంది.

## నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,000/- విరాళం



స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు

పెదకాకాని, ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్ : పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, సూరేపల్లి గ్రామ వాస్తవ్యులు రావు భాస్కర్ రావు సోమవారం రూ. 1,00,000/- లు విరాళం అందించి నట్లు ఆలయ ఉప కమిషనర్  గోగినేని లీలా కుమార్ తెలిపారు.ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా చైర్మన్ మరియు ఉప కమిషనర్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు. దాతలకు ప్రత్యేక దర్శనం,వేద ఆశీర్వచనం చేయించి శ్రీ

## శంకుస్థాపన - కమిటీ ప్రమాణ స్వీకారం టిడిపి







**బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్:**
తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ కార్యాలయం తో పాటుగా కమిటీ ప్రమాణస్వీకారం ఆదివారం ఘనంగా నిర్వహించారు.జిబిసి రోడ్, కొత్త కంకటపాలెం డెఫ్ అండ్ డం స్కూల్ ప్రక్కన ఘనంగా నిర్వహించినఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాబాపట్ల జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, గృహ నిర్మాణ శాఖ అండ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య,బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్,ఎమ్మెల్సీ, 3వ జోన్ ఇన్‌ఛార్జ్ వేపాటి చిరంజీవిరావు,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు,వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.యన్. విజయ్ కుమార్,పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.చీరాల నియోజకవర్గంలోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం మరియు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం బాపట్ల పార్లమెంట్ పరిధిలో పార్టీకి నూతన ఉత్సాహాన్ని నింపిన ఘట్టంగా నిలిచింది.

## నాదెండ్ల మండలం బిజెపి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నల్లమోతు మాధవరావు

**- పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరి శశి కుమార్**

**నాదెండ్ల, ఫిబ్రవరి - 23 (లక్ష్యం న్యూస్)**
చిలకలూరిపేట నియోజకవర్గంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు సోమవారం పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ చేతుల మీదగా నాదెండ్ల మండల బిజెపి నూతన అధ్యక్షులు గా నల్లమోతు మాధవరావు నియమక పత్రం ను అందుకున్నారు. నాదెండ్ల మండలం బిజెపి అధ్యక్షులు నల్లమోతు మాధవరావు మాట్లాడుతూ నేను భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోది అభిమానిని,ఆయన సేవా భావాలు, సేవా దృక్పథంతో భారతదేశాన్ని ముందుకు నడిపిస్తున్న ఆశా కిరణం మోడీ అని ఆయన అన్నారు.అదే సంకల్పంతో నాదెండ్ల మండల ప్రజలకు అండగా ఉండి భారతీయ జనతా పార్టీని ముందుకు



నడిపించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో  పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు శివ నాగేశ్వరరావు, జిల్లా కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర్ రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జి వంశీ, పల్నాడు జిల్లా యువమోర్చా అధ్యక్షులు పులిగుజ్జు మహేష్, పట్టణ అధ్యక్షులు కోటా పవన్ కుమార్ గాంధీ, పట్టణ ఉపాధ్యక్షులు కోటా చంద్ర, పట్టణ మీడియా ఇన్చార్జ్ రావికింది రామకృష్ణ, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, మాజీ పట్టణ అధ్యక్షులు దడబడ పుల్లయ్య, ఎడ్లపాడు మండల యువమోర్చా అధ్యక్షుడు కోటి, పట్టణ సెక్రెటరీ గుమ్మా బాలకృష్ణ, జనతా వారది మీడియా ఇంచార్జి కోమటి వాసు, బిజెపి సీనియర్ నాయకురాలు ఎలిజిబెత్ రాణి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతరలో  ఎమ్మెల్సీ అంజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి



**గడ్డపోతారం ఫిబ్రవరి 23 ( లక్ష్యం ప్రతినిధి )**
గడ్డపోతారం మున్సిపల్ ఖాజీపల్లిలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామివారి 18వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల మమత నవీన్, గండి స్వప్న కుమార్ యాదవ్, అర్కాల్ సంధ్య సురేష్, నాయకులు మురళి




యాదవ్, సమీర్, గణేష్, వరుణ్, బాలు, మహేష్, అశోక్, మాజీ వార్డు మెంబెర్ కురుమ కృష్ణ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : జేఏసీమాచర్లలో జేఏసీ నిరసన


మాచర్ల లక్ష్యం ప్రతినిధి :
దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం సహకార సంఘం కార్యాలయం ముందు నాయకులు విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, సహకార పరపతి సంఘాల ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లపై పలుమార్లు ప్రభుత్వాన్ని కోరినా స్పందన లభించలేదని అన్నారు. ఏళ్ల తరబడి తక్కువ వేతనాలతోనే విధులు నిర్వర్తిస్తున్నామని పేర్కొన్నారు. జి.ఓ. నెం.36ను వెంటనే అమలు చేయాలని, 2019 నుంచి 2024 వరకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు మరియు మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీపై సీలింగ్ విధించి కేవలం రూ.2 లక్షలు మాత్రమే చెల్లించడం అన్యాయమని, గ్రాట్యుటీ చట్టం ప్రకారం పూర్తి మొత్తాన్ని చెల్లించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా సహకార సంఘాల ఉద్యోగులకు కూడా 62 సంవత్సరాల రిటైర్మెంట్ వయోపరిమితి వర్తింపచేయాలని సూచించారు. 2019 తర్వాత నియమితులైన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేసి, జి.ఓ. నెం.36 అమలుతో పాటు జేఏసీ ప్రతిపాదించిన అన్ని డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల, మాచర్ల, వెల్దుర్తి, దుర్గి ప్రాంతాల జేఏసీ నాయకులు జింకల చెన్నయ్య, పి. రాజసాగర్ రెడ్డి, ఎస్. బ్రహ్మేశ్వరరావు, బి. రామకృష్ణ, ఇ. వెంకటేశ్వర్లు, బి. కొండలరావు, షేక్ లాల్ అహ్మద్, ఎస్. జానీ భాష, హెచ్. సాంబశివరావు, ఐజాక్, ఎం. గురవయ్య, కే. సాంబశివరావు,




**నిరసన తెలుపుతున్న జేఏసీ నాయకులు.**

మల్లికార్జున రెడ్డి, పి. వెంకటేశ్వర్లు, జి. గోపి, అంకమరావు, అరుణ, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పట్టాలను రద్దు చేయాలి - సిపిఎం నాయకుడు శివాజీ



Counter-1 (32)

Date:23-02-2026

గౌరవనీయులు అయిన
... జిల్లా కలెక్టర్ గారికి
ప్రజా ఫిర్యాదుల ... వ్యవస్థ

విషయం: ప్రభుత్వ భూమి. పేదల నివాస భూములను పెద్దలకు అక్రమముగా కట్టబెట్టే కుట్ర చేస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ

పెదకాకాని గ్రామ సర్వే నెంబరు9051B1- 9051B2 ప్రభుత్వ భూమి లో నిరుపేదలు 2007 సంవత్సరం నుండి310 ఇండ్లు నివాసాలు ఏర్పాటు చేసుకొని సుమారు 1200 మంది జనాభా ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం వారు ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ఇంటి పన్నులు కల్పించారు. గతంలో గ్రామపంచాయతీ వారు ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి హౌస్ లైట్లు వీధిలైట్లు స్థానిక శాసన సభ్యుల నిధుల నుండి ఒక మెయిన్ రోడ్డు 12 అడ్డరోడ్లు సిసి రోడ్లు నిర్మాణం చేసి మౌళిక వసతులు కల్పించారు. ఇండ్ల పట్టాలు ఇవ్వాలని తాహసిల్దార్ గారిని అభ్యర్థించగా 2010 సంవత్సరంలో తాహసిల్దారు గారు సర్వే చేయించి లేఅవుట్ వేసినారు కొంతభూమికి ఇండ్ల పట్టాలు ప్రింటు చేశాము త్వరలో ఇండ్ల పట్టాలు ఇస్తాము అని చెప్పారు. గతంలో వజ్జా వెంకటేశ్వరావు మరియు కొంతమంది పెద్దలకు ఈ భూమిపై కన్ను పడి ఈ భూమి అక్రమముగా కాజేయాలని ప్రభుత్వాన్ని కోర్టులను తప్పుదారి పట్టించి మాకు పట్టా ఉంది అని సర్వే నెంబరు 905.401 నకిలీ పట్టా సృష్టించారు2010 సంవత్సరం ఆనాటి తాహసిల్దారు ఈ వెంకటాచారి గారు మరియు అనిల్ కుమార్ గారు ఈ భూమి వజ్జా వెంకటేశ్వరరావుకి ఏటువంటి సమంద ము లేదు సర్వే నెంబర్ 905 1B2 భూమిలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు అని2010 సంవత్సరంలో హైకోర్టుకి రిపోర్ట్ రాశారు కేసు ఫైనల్ కి వచ్చేసరికి వజ్జావెంకటేశ్వరావు కేసు హైకోర్టులో ఒఫస్ తీసుకున్నారు.

21-02-2026 వ తేదీన పెదకాకాని సచివాలయం 5 వీఆర్ఓ షేక్ షర్మిల సుల్తానా గారు శ్రీమతి పోలవరపు ధన రాజ్యలక్ష్మి మరియు కొంతమంది ని వెంటపెట్టుకొని సర్వే నెంబరు 905-1B2 ప్రభుత్వ భూమి హద్దులను వారికి చూపించి 20 సంవత్సరాలుగా నీరు పేదలు నివాసం ఉంటున్న ప్రభుత్వ భూమి వారికి అనుకూలంగా పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు వీఆర్ఓ షేక్ షర్మిల సుల్తానా గారిని ఇది ప్రభుత్వం భూమి ప్రవేటు దళారులకు ఎలా ఇస్తారు అని మేము అడగగా తాహసిల్దారు గారు హద్దులు చూపించమన్నారు అని వీఆర్ఓ షేక్ షర్మిల సుల్తానా గారు చాలా దురుసుగా మీరు ఏమి చేసుకుంటారో చేతనైంది చేసుకోండి అని సమాధానం చెప్పారు ప్రభుత్వ భూమి అక్రమంగా పెద్దలకు కట్టబెట్టాలి అని ప్రయత్నం చేస్తున్న రెవెన్యూ అధికారులపై మరియు ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించి శ్రీమతి పోలవరపు ధన రాజ్యలక్ష్మి అను వారిపై విచారణ జరిపి సర్వే నెంబరు905.401 నకిలీ పట్టా రద్దు చేయాలని వారిపై చర్యలు తీసుకోవాలని సదర్ భూమిలో నివాసము ఉంటున్న పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరుచున్నాము

ఇట్లు
తమ విధేయులు

నన్నపనేని శివాజీ
ADHAR NO:476766797022
PH.NO:8341133544


**పెదకాకాని, ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్ :**
ప్రభుత్వ భూమి. పేదల నివాస భూములను పెద్దలకు అక్రమముగా కట్టబెట్టే కుట్ర చేస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గుంటూరు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని సిపిఎం నాయకులు అందించారు సిపిఎం నాయకులు నన్నా శివాజీ మాట్లాడుతూ పెదకాకాని గ్రామ సర్వే నెంబరు9051దీ1- 9051దీ2 ప్రభుత్వ భూమి లో నిరుపేదలు 2007 సంవత్సరం నుండి310 ఇండ్లు నివాసాలు ఏర్పాటు చేసుకొని సుమారు 1200 మంది జనాభా ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం వారు ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ఇంటి పన్నులు కల్పించారు. గతంలో గ్రామపంచాయతీ వారు ప్రతి ఇంటికి మంచినీటి




కొళాయి హౌస్ లైట్లు వీధిలైట్లు స్థానిక శాసన సభ్యుల నిధుల నుండి ఒక మెయిన్ రోడ్డు 12 అడ్డరోడ్లు సిసి రోడ్ల నిర్మాణం చేసి మౌళిక వసతులు కల్పించారు. ఇండ్ల పట్టాలు ఇవ్వాలని తాహసిల్దార్ గారిని అభ్యర్థించగా 2010 సంవత్సరంలో తాహసిల్దారు గారు సర్వే చేయించి లేఅవుట్ వేసినారు కొంతభూమికి ఇండ్ల పట్టాలు ప్రింటు చేశాము త్వరలో ఇండ్ల పట్టాలు ఇస్తాము అని చెప్పారు. గతంలో వజ్జా వెంకటేశ్వరావు మరియు కొంతమంది పెద్దలకు ఈ భూమిపై కన్ను పడి ఈ భూమి అక్రమముగా కాజేయాలని ప్రభుత్వాన్ని కోర్టులను తప్పుదారి పట్టించి మాకు పట్టా ఉంది అని సర్వే నెంబరు 905.401 నకిలీ పట్టా సృష్టించారు2010 సంవత్సరం ఆనాటి తాహసిల్దారు ఈ వెంకటాచారి మరియు అనిల్ కుమార్  ఈ భూమి వజ్జా వెంకటేశ్వరరావుకి ఏటువంటి సమంద ము లేదు సర్వే నెంబర్ 905 1దీ2 భూమిలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు అని2010 సంవత్సరంలో హైకోర్టుకి రిపోర్ట్ రాశారు కేసు ఫైనల్ కి వచ్చేసరికి వజ్జావెంకటేశ్వరావు కేసు హైకోర్టులో ఒఫస్ తీసుకున్నారు. 21-02-2026 వ తేదీన పెదకాకాని సచివాలయం 5 వీఆర్ఓ షేక్ షర్మిల సుల్తానా పోలవరపు ధన రాజ్యలక్ష్మి మరియు కొంతమంది ని వెంటపెట్టుకొని సర్వే నెంబరు 905-1దీ2 ప్రభుత్వ భూమి హద్దులను వారికి చూపించి 20 సంవత్సరాలుగా నీరు పేదలు నివాసం ఉంటున్న ప్రభుత్వ భూమి వారికి అనుకూలంగా పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు వీఆర్ఓ షేక్ షర్మిల సుల్తానా ని ఇది ప్రభుత్వం భూమి ప్రవేటు దళారులకు ఎలా ఇస్తారు అని మేము అడగగా తాహసిల్దారు  హద్దులు చూపించమన్నారు అని వీఆర్ఓ షేక్ షర్మిల సుల్తానా చాలా దురుసుగా మీరు ఏమి చేసుకుంటారో చేతనైంది చేసుకోండి అని సమాధానం చెప్పారు ప్రభుత్వ భూమి అక్రమంగా పెద్దలకు కట్టబెట్టాలి అని ప్రయత్నం చేస్తున్న రెవెన్యూ అధికారులపై మరియు ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించి శ్రీమతి పోలవరపు ధన రాజ్యలక్ష్మి అను వారిపై విచారణ జరిపి సర్వే నెంబరు905.401 నకిలీ పట్టా రద్దు చేయాలని వారిపై చర్యలు తీసుకోవాలని సదరు భూమిలో నివాసము ఉంటున్న పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు.

# రావెళ్ల ఉదయ్ కుమార్ కు మంత్రి రవీంద్ర, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సన్మానం

- సేవకు డాక్టరేట్ ఔదార్యానికి గుర్తింపు: మంత్రి రవీంద్ర
- తండ్రి స్ఫూర్తితో ఉదయ్ సేవ ఆదర్శనీయం: బుద్ధప్రసాద్











**చల్లపల్లి ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్**

సమాజ సేవ ద్వారా డాక్టరేట్ పొందటం ఔదార్యానికి తగిన గుర్తింపు అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం రాత్రి చల్లపల్లిలోని సీఆర్ వికాస కేంద్రంలో రావెళ్ల యువసేన ఆధ్వర్యంలో ఉదయ్ కుమార్ కు సన్మాన సభ జరిగింది. ఉదయ్ కుమార్ ఇటీవల అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారిచే సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ అందుకున్న ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధి మంత్రి కొల్లు రవీంద్ర, విశిష్ట అతిధి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య), నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్-సుధాబిందు దంపతులను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. తండ్రి సేవతో స్ఫూర్తి పొంది, 2004 నుంచి సమాజ సేవ చేస్తున్న రావెళ్ల ఉదయ్ కుమార్, రావెళ్ల ప్రవీణ్ కుమార్ లను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ తండ్రి స్ఫూర్తితో సమాజానికి సేవ చేస్తున్న రావెళ్ల ఉదయ్ కుమార్ ను అభినందించారు. ప్రకృతి విపత్తు వరదల సమయంలో లంక గ్రామాల బాధితులకు ఉదయ్ చేసిన సహాయ కార్యక్రమాలకు తాను కూడా హాజరైనట్లు తెలిపారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో డాక్టరేట్ అందుకోవటం నియోజకవర్గానికి గర్వకారణం అన్నారు. 2004 నుంచి రావెళ్ల సేవా సమితి ద్వారా మంగళాపురం గ్రామంలో పేద విద్యార్థులకు సహాయం, జడ్పీ హైస్కూలుకు క్రీడా పరికరాలు సమకూర్చటంతో పాటు, ప్రతి ఏటా గ్రామంలో విద్యా అభివృద్ధికి అనేక సేవలు, సహాయ కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. తండ్రి స్ఫూర్తితో ఉదయ్ చేస్తున్న సేవ ఆదర్శనీయం అన్నారు. స్వగ్రామంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు విద్యా, వైద్య ఖర్చులకు సహాయం, ఈ ప్రాంతంలో అగ్ని ప్రమాద బాధితులకు సహాయం అందిస్తున్న ఉదయ్ కుమార్ ప్రశంసనీయులు అన్నారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ రావెళ్ల ఫౌండేషన్ ద్వారా ఉదయ్ కుమార్ విస్తృత సమాజ సేవ ద్వారా అమెరికా యూనివర్సిటీ డాక్టరేట్ అందుకోవటం వారి సేవలకు లభించిన గుర్తింపు అన్నారు. కృష్ణా నదికి భారీ వరదలు వచ్చిన సమయంలో ఉదయ్ కుమార్ తమ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని వరద బాధితులకు తమవంతు సహాయం అందచేశారని తెలిపారు. ఉదయ్ కుమార్ అమెరికా యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ అందుకోవటం అభినందనీయం అన్నారు. అతిధులు, వక్తలు ఉదయ్ కుమార్ సేవలు ప్రశంసించి, డాక్టరేట్ అందుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రావెళ్ల సేవా సొసైటీ అధ్యక్షులు, చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్ పర్యవేక్షణలో రావెళ్ల సేవా సొసైటీ ప్రధాన కార్యదర్శి రావెళ్ల విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మచిలీపట్టణం మాజీ మునిసిపల్ చైర్మన్ మోటుమర్రి బాబాప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు తాతినేని చినపూర్ణ, ఏపీపీ కర్రా సుధాకర్, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు పైడిపాముల కృష్ణకుమారి, బోలెం నాగమణి, పైడిపాముల స్వప్న, నియోజకవర్గ టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, జనసేన నాయకులు, రావెళ్ల కృష్ణ అభిమానులు, రావెళ్ల సేవా సమితి సభ్యులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ కళ్ళకు గంతలు కట్టుకుని సహకార సంఘాల ఉద్యోగుల నిరసన







మైలవరం, ఫిబ్రవరి 23: ( లక్ష్యం ప్రతినిధి): న్యాయమైన తమ సమస్యల పరిష్కారం కోరుతూ సహకార సంఘాల ఉద్యోగులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన ప్రదర్శన నిర్వహించారు. డిసెంబర్ 5 నుండి న్యాయమైన, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరు తూ ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల ఉద్యోగుల జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు మైలవరం సబ్ డివిజన్ పరిధిలోని సహకార సంఘాల ఉద్యోగులంతా సోమవారం నాడు కళ్ళకు గంతలు కట్టుకొని మైలవరం ప్రధాన వీధులలో నినాదాలతో కూడిన నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక బోసు బొమ్మ సెంటర్లో మానవహారంగా ఏర్పడి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు మైలవరం బ్రాంచ్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. గత రెండు మాసాల పైబడి సమస్యల పరిష్కారం కోసం వివిధ దశలలో ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని సహకార సంఘ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోని నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవడం లేదంటూ మండిపడ్డారు. ప్రభుత్వంపై ఎటువంటి భారం పడని తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని సహకార సంఘ ఉద్యోగులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం సబ్ డివిజన్ పరిధిలోని అనేక సహకార సంఘాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**మైలవరం, ఫిబ్రవరి 23: ( లక్ష్యం ప్రతినిధి):**

మైలవరం ఏఎంసీ చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ, జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో బెస్ట్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఆదివారం మండలంలోని క్రొత్తచంద్రగూడెం ఎంపీపీ స్కూల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల రామ్మోహన్రావు(గాంధీ)పాల్గొన్నారు. ఏఎంసీ చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంప్ నందు 2500 రూపాయల విలువ గల ఎముకల సాంద్రత పరీక్ష మరియు ఇతర పరీక్షలన్నీ ఉచితంగా చేసి మందులు కూడా ఉచితంగా ఇచ్చినారు. ఈ మెడికల్ క్యాంపులో జనసేనపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్,కొండపల్లి మున్సిపాలిటీ కో ఆప్షన్ మెంబర్ ఎర్రంశెట్టి నాని,జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు ఏ.శివరాం ప్రసాద్, పిఏసిఎస్ డైరెక్టర్ ప్రత్తి తిరుపతిరావు,డాక్టర్ శ్రీ తేజ,డాక్టర్ నవీన్,డాక్టర్ పూజిత,డాక్టర్ మధు మరియు బెస్ట్ హాస్పిటల్స్ స్టాఫ్,జనసేన నాయకులు కూసుమంచి కిరణ్ కుమార్,గజరావు శ్రీనివాసరావు,జీ.వి రవితేజ,వీర్ల పౌల్ రాజ్,శీలం కృష్ణమూర్తి,షేక్ బడే హజరత్,తోమ్మండ్రు నవీన్,మత్తి హరికృష్ణ,దాసరి వెంకట శశి కుమార్,మర్రి కొండలరావు,కడియం బాలరాజు,శీలం చందు,కడియం విజయ్ మరియు జనసైనికులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మార్చురీ గదికి గౌడ సంఘం విరాళం



మైలవరం, ఫిబ్రవరి 23: ( లక్ష్యం ప్రతినిధి ):ఇటీవల మైలవరం లయన్స్ వైకుంఠధామంలో ఏర్పాటు చేసిన మార్చురీ నిమిత్తం మైలవరం గౌడ సంఘం వారు 75 వేల రూపాయల విరాళాన్ని ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త పాలకమండలి చైర్మన్ ఎస్.వి సుధాకర్ రావుకి ఆదివారం మైలవరంలోని ఆయన కార్యాలయంలో గౌడ సంఘం నేతలు అందచేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు గౌడ సంఘం నేతలను అభినందించారు. దాతల సహకారముతో దాదాపు కోటి రూపాయల ఖర్చుతో ప్రజలకు కావలసిన అన్ని వసతులతో సౌకర్యంగా ఉండేటట్లుగా వైకుంఠధామమును అభివృద్ధి చేశామని, ప్రజల సౌకర్యార్థం నిత్య కర్మల భవనం, మార్చురీ గదులను కూడా ఏర్పాటు చేశామని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. అంతర్గత రోడ్లతోపాటు 50 లక్షలు ఖర్చు కాగల గ్యాస్ ఆధారిత దహన ప్లాంట్ ను ఏర్పాటు చేయవలసి ఉన్నదని దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, సాంబశివరావు, శీను, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి సిఐ పి. శరత్ బాబు ఆధ్వర్యంలో సెయింట్ జాన్స్ పాఠశాలలో

# డ్రగ్స్ పై విద్యార్ధులతో అవగాహన కార్యక్రమం

- చదువు ముద్దు డ్రగ్స్ వద్దు
- డ్రగ్స్ కు దూరంగా ఉండండి జీవితాన్ని కాపాడుకోండి
- విద్యార్థినివిద్యార్థులతో సిఐ శరత్ బాబు




**కారంపూడి. ఫిబ్రవరి 23 (లక్ష్యం న్యూస్)**

పల్నాడు జిల్లా ఎస్పీ బి. వి కృష్ణ రావు ఆదేశాల మేరకు కారంపూడి సర్కిల్ సిఐ పి. శరత్ బాబు ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాలలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కారంపూడి సిఐ శరత్ బాబు మాట్లాడుతూ విద్య ముద్దు డ్రగ్స్ వద్దు అనే నినాదంతో ప్రతిఒక్క విద్యార్థి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మంచిగా చదువుకొని తల్లితండ్రులకు మంచి గౌరవం తెచ్చేలా ప్రతిఒక్క విద్యార్థి ప్రతిఒక్క విద్యార్థి ఉన్నత స్థానాలను అధిరోహించాలని అయన అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడి విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అయన సూచించారు. డ్రగ్స్ పట్ల విద్యార్థులలో అవగాహన పెంచేందుకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా స్కూల్స్, కళాశాలల చుట్టూపక్కల 100 మీటర్ల పరిధిలో ఉన్న షాపులను తనిఖీ చేసి గుట్కాలు, టొంబకు, సిగరేట్లు ఇతర పొగాకు ఉత్పత్తులు వినియోగిస్తున్న షాపుల యజమానుల పైన కోప్ట చట్టం 2023 ప్రకారం జరిమానా విధించడం జరుగుతుందని సిఐ తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు గంజాయి, డ్రగ్స్, తాంబకు వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అయన సూచించారు. పోలీస్ శాఖ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అవగాహనా కార్యక్రమలను ఏర్పాటు చేయడం జరిగిందని మత్తు పదార్థాల వాడకంతో కలిగే శారీరక, మానసిక సమస్యలను వివరించి వాటిని వాడిన కలిగిన రవాణా చేసిన కొనిన లేదా అమ్మిన వారికీ పిఐటి ఎన్ డిపి ఎస్ మరియు ఫైనాన్సియల్ ఇన్వెస్టిగేషన్ గురించి వివరిస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని వారు చదువు పట్ల శ్రద్ధ చూపి మంచి ఉన్నత ఉద్యోగాలు సాధించి పల్నాడు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సిఐ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్స్ పాఠశాల హెచ్ ఎం కరస్పాండంట్ అనిల్, ఈగల్ టీమ్ పల్నాడు జిల్లా, పాఠశాల యాజమాన్యం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో

## ఎస్ ఎస్ కే విద్యార్థుల ప్రతిభ



మైలవరం, ఫిబ్రవరి 23: ( లక్ష్యం ప్రతినిధి):ఏలూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో మైలవరం ఎస్ ఎస్ కే పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను చాటారు. స్థానిక ఎస్ఎస్కే ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన విద్యార్థులు పాల్గొని వివిధ కేటగిరీలలో మొదటి స్థానం గెలుచుకున్నారు.అదేవిధంగా పాల్గొన్న విద్యార్థులకు కన్సోలేషన్ ప్రైసెస్ సాధించారు.ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి మోహన్ రావు,ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ గొల్లపూడి శ్రీ భావన మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి తగినన్ని నిధులు కేటాయించాలి

- ఏపీ రైతు సంఘం రాష్ట్రా నాయకులు
- హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ

**చల్లపల్లి ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్**



రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు తగినన్ని నిధులు కేటాయించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ, రైతు సంఘం నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈ నెల 14న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ రైతాంగాన్ని, ముఖ్యంగా కౌలు రైతులను తీవ్ర నిరాశకు గురిచేసిందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కేవలం 4.31 శాతం మాత్రమే కేటాయించడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఉందన్నారు. అన్నదాత సుఖీభవ' పథకానికి గతంలో రూ. 9.4 వేల కోట్లు ఉంటే ప్రస్తుతం 6.66 వేల కోట్లకు తగ్గించారానితెలిపారు. రాష్ట్రంలో మెజారిటీ భూములు సాగు చేస్తున్న కౌలు రైతుల ప్రస్తావనే బడ్జెట్లో లేకపోవడం దురదృష్టకరమ్మన్నారు. ఉచిత పంటల బీమాను ఎత్తివేయడం, ప్రకృతి విపత్తుల సహాయ నిధికి నిధులుసున్నాగా ఉండటంపట్ల రైతులు అభద్రత భావానికి గురౌతున్నారని తెలిపారు. పశుసంవర్ధక, మత్స్య, ఆక్వా, సెరికల్చర్ వంటి ఉపాధినిచ్చే రంగాలకు ఆశించినప్రాధాన్యత లభించలేదని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు కనీసం పది శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వాగ్దానం మేరకు నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలన్నారు. ధరల స్థిరీకరణకు రూ.3 వేల కోట్లు, వడ్డీ రాయితీకి రూ. 2వేల కోట్లు మ ఉచిత పంట బీమాకు రూ. 2వేలకోట్లు కేటాయించాలని కోరారు. మైనర్ ఇరిగేషన్ పనులకు రూ. 5 వేల కోట్లు కేటాయించి . రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న సాగునీటిప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయరంగానికి నిధులు పెంచేలా కేంద్రం పై ఒత్తిడి తేవాలని కోరారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, రైతు సంఘం నాయకులు కొర్రపాటి ముఖర్జీ, చంద్ర సుబ్బారావు, సిపిఐ నాయకులు నక్కా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ మాచర్ల డీఎం కార్యక్రమము

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

మాచర్ల డిపో నందు మంగళవారం డయల్ యువర్ మాచర్ల డీఎం కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు, డిపో మేనేజర్ బత్తుల వీరస్వామి ఒక సోమవారం ప్రకటనలో తెలిపారు. మాచర్ల పరిసర గ్రామ ప్రజలు, ప్రయాణికులు వారి గ్రామాలకు సంబంధించిన బస్సుల విషయములో సమస్యలు, సూచనలు, సలహాలు, 9959225432 నంబర్ కు ఫోన్ చేసి తెలపాలని, కార్యక్రమము ఉదయం 11.00 గం.ల నుండి 12.00 గం.ల వరకు జరుగుతుందని డీఎం వీరస్వామి పేర్కొన్నారు.

# ఘనంగా కింజరపు ఎర్రం నాయుడు జయంతి వేడుకలు....





మైలవరం,ఫిబ్రవరి: 23 (లక్ష్యం ప్రతినిధి )
ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం, మైలవరం లోని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ గారి కార్యాలయం నందు సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కింజరపు ఎర్రం నాయుడు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైలవరం తెలుగు యువత అధ్యక్షుడు లంక నితీష్ నాయకులు కార్యకర్తలు తెలుగు యువత పాల్గొన్నారు

# గోవా పర్యాటక విధానం బాపట్లకు ఆదర్శం - కలెక్టర్

## - గోవా సీఎంను కలిసిన బాపట్ల కలెక్టర్ బృందం








**బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్:**
జిల్లాలో తీర ప్రాంత పర్యాటక రంగ అభివృద్ధి లక్ష్యంగా మూడు రోజుల పాటు గోవా రాష్ట్రంలో అధ్యయన పర్యటన చేపట్టిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ బృందం శనివారం పర్యటనను ముగించింది. ఈ సందర్భంగా బృందం గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ ను మర్యాదపూర్వకంగా కలిసింది.దేశంలో గోవాను ప్రముఖ పర్యాటక రాష్ట్రంగా తీర్చిదిద్దిన విధానంపై కలెక్టర్ బృందం హర్షం వ్యక్తం చేసింది. పర్యటన సందర్భంగా అక్కడి అధికారులు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున గోవా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శాలువా కప్పి సత్కరించి ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ రూపొందించిన కాఫీ టేబుల్ పుస్తకాన్ని ముఖ్యమంత్రికి అందజేయగా, గోవా పర్యాటక విధాన పుస్తకాన్ని ముఖ్యమంత్రి కలెక్టర్ బృందానికి అందించారు.నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ముఖ్యమంత్రి సూచించారు. నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని, భవిష్యత్తులో న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తవని పేర్కొన్నారు. ఇంకా గోవా ముఖ్యమంత్రి మాట్లాడుతూఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ఈ-పాలన విధానం ప్రశంసనీయమన్నారు. ఏపీలో సాంకేతిక ఆధారిత డిజిటల్ సేవల ద్వారా అమలవుతున్న పరిపాలనా విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు గోవా అధికార బృందం త్వరలో ఆంధ్రప్రదేశ్ లో పర్యటిస్తుందని తెలిపారు. కాగా గోవా పర్యటనలో పొందిన అనుభవాలను బాపట్ల తీర ప్రాంత అభివృద్ధిలో అమలు చేస్తామని కలెక్టర్ బృందం వెల్లడించింది.ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, తహసీల్దార్ కె. గోపికృష్ణ, ఎంపీడీవో ఎం. రాజేష్ బాబు, జిల్లా పర్యాటక అధికారి అలీ అస్గర్ షేక్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ప్రాజెక్టు మేనేజర్లు శివ శరణ్, షేక్ సజిత్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారాన్ని కోరుతూ అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష

**- జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీల దీక్షలు**
**- సమస్యల పరిష్కారం కాని పక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం**










**మొవ్వ ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్**
అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాన్ని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో అంగన్వాడీలు రిలే దీక్షలను ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద సోమవారం చేపట్టారు ఆయా దీక్ష శిబిరాలలో అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంగన్వాడీల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించడంతోపాటు సమస్యలపై పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో ఆ ప్రాంతం మారుమ్రోగింది దీక్ష శిబిరం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించారు మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ లందరూ సోమవారం సమస్యల పరిష్కారాన్ని కోరుతూ నిరాహార దీక్షను చేపట్టారు ఈ దీక్షా శిబిరాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అనేకసార్లు పరిష్కారాన్ని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టడంతో పాటు అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలను చేపట్టి జిల్లా ఉన్నతాధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలను అందించిన విషయాన్ని గుర్తు చేశారు ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని తెలిపారు సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని అందుకు అంగన్వాడీలు సన్నద్ధం కావాలన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కార దిశగా ఆలోచన చేసి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేయవలసి వస్తుందని అందుకు అంగన్వాడీలు ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# కౌన్సిలర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్





**గడ్డపోతారం ఫిబ్రవరి 23 (లక్ష్యం ప్రతినిధి)**
గడ్డ పోతారం మున్సిపాలిటీలో తొలి మున్సిపల్ పాలకవర్గం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ చేసే అవకాశం అతి కొద్ది మందికే లభిస్తుందని..ప్రజలు అందించిన ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాబోయే ఐదేళ్లపాటు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని పాలకవర్గానికి సూచించారు. పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల రూపాయల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందని..అతి త్వరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ వారి నమ్మకాన్ని చూరగొనాలని కోరారు.గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో గల హెట్రో ల్యాబ్ పరిశ్రమ యాజమాన్యం ప్రభుత్వ అనుమతులు లేకుండా (12) ఎకరాల్లో అక్రమంగా నిర్మాణాలు చేస్తోందని. వాటిని వెంటనే తొలగించేలా కౌన్సిల్ లకు ఏకగ్రీవ తీర్మానం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే సూచనలకు అనుగుణంగా మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేశారు. మరియు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నగరం లో కొత్తగా ఏర్పడిన బార్ షాప్ లు







కొండపల్లి,ఫిబ్రవరి :23 (లక్ష్యం ప్రతినిధి )
- ఎక్సైజ్ అధికారులు బార్ షాప్ లను ఎక్కడ ఉన్నాయో చూసి అనుమతులు ఇచ్చారా లేక చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా - కొండపల్లి కొత్తగేటు నివాస గృహాల మధ్య బార్ షాపు నిర్మించటం పై స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు- ఇబ్రహీంపట్నం కొండపల్లి బస్టాప్ వద్ద వైన్ షాపు పక్కకు వెళ్ళింది అని అనుకునే లోపల దాని పక్కనే బార్ షాప్ రావటంతో ప్రయాణికులు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారు? అని అధికారులకు తెలియదా? అని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గతంలో మందుబాబుల వల్ల ఎన్నో ఇబ్బందులు పడ్డ ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని,ఎక్సైజ్ అధికారులు ఈ అనుమతులు ఇచ్చారా అని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఈ బార్ షాపులకు పార్కింగ్ ఎక్క లేకుంటే రోడ్లమీద పార్కింగ్ చేస్తారాట్రాఫిక్ పోలీసు అధికారులు ఈ బారు షాప్ యజమానులకు ఎటువంటి నియమ నిబంధనలు విధిస్తారో వేచి చూడాల్సిందేలేకుంటే గతంలో లాగే రోడ్లమీద పార్కింగ్ చేస్తారా

# ఘనంగా మండలి వెంకట కృష్ణారావుకు నివాళులు

## - పూషడంలో నివాళులర్పించిన గ్రామస్తులు



ఘంటసాల:
ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, దివిసీమ గాంధీ మండలి కృష్ణారావు శత జయంతి వేడుకలను అవనిగడ్డ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఘంటసాల మండల పరిధిలోని పూషడం గ్రామంలో సర్పంచ్ అంకం మారుతీరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు మండలి వెంకట కృష్ణారావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సర్పంచ్ మాట్లాడుతూ దివిసీమ ఉప్పెన సమయంలో ఎంతోమందికి సేవలు అందించిన మహానీయుడు కృష్ణారావు అని కొనియాడారు. దివిసీమ పునర్ నిర్మాణంలో ఆయన పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. మంచి పనులు చేసేవారు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా ఉంటారని, అందుకు నిదర్శనం వెంకట కృష్ణారావు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గల్లా పాము, సింగూలూరి సోంబాబు, పాల కేంద్రం అధ్యక్షులు గల్లా నాగ వరప్రసాద్, పాశం కోటయ్య, బీమా రాఘవ రావు, కూనసాని సుబ్బారావు, తుమ్మల ఆదినారాయణ, కటారి వెంకట రత్నం, గల్లా సుధా, అంకం వెంకన్న, గల్లా రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఖాజిపల్లి మల్లికార్జున స్వామి

## జాతర ఉత్సవాలకు ఆహ్వానం



గడ్డపోతారం ఫిబ్రవరి 23 (లక్ష్యం ప్రతి నిధి) :గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజీపల్లి శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి 18‘వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆలయంలో నిర్వహించనున్న జాతర ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వి.చంద్రారెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. మూడు రోజులపాటు ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వాహబ్ ఆంజనేయులు , కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి , రవుఫ్ , ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# రేమాల వారి పాలెం గ్రామంలోని

# డ్రైనేజీ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు



రేమాలవారిపాలెం 999
గ్రామంలో గత 20 రోజులుగా వినబడని డ్రైనేజీ సమస్య ఇటీవల పోలీస్ స్టేషన్ వరకు తీసుకెళ్లబడింది.ఈ సమస్యను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కూటమి నేతలు కూడా సమస్యను గుర్తించి, సంఘటన స్థలానికి చేరుకున్నారు.తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు, బావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్, వక్కపట్ల వారిపాలెం సర్పంచ్ అంబటి శ్యామ్ ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి హరి, గుడివాక శివరావు తదితర నాయకులు ఈ సమస్యను పరిష్కరించడానికి ముదుకు వచ్చారు. వారి ప్రయత్నాల ఫలితంగా, డ్రైనేజీ సమస్య పరిష్కరించబడింది.గ్రామస్తులు తమ సమస్య పరిష్కారానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా, స్థానిక నాయకులు మరియు అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

# పేదల ఆర్థిక స్థితిని మెరుగపర్చడ మే

## పి - 4లక్ష్యం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- చెవిటి,మూగ చిన్నారికి దాతల సహకారంతో సమకూర్చిన....రూ.55వేల విలువచేసే వినికిడి యంత్రాన్ని అందించిన ఎమ్మెల్యే





**గుడివాడ ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్**

పేదల ఆర్థికస్థితిని మెరుగు పర్చడమే పి-4 కార్యక్రమ ప్రధాన లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పి-4 కార్యక్రమంలో భాగంగా మూగ చెవిటి వాడైనా గుడివాడ బాపూజీ నగర్ కు చెందిన 8ఏళ్ల చిన్నారి మహమ్మద్ రసూల్ కు, ఎన్నారై వీర్నాల బాలాజీ దాతృత్వంతో సమకూర్చిన రూ.55 వేల విలువచేసే వినికిడి యంత్రాన్నీ ప్రజావేదిక కార్యాలయంలో చిన్నారికి సోమవారం ఎమ్మెల్యే రాము అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ దార్శనికులు సీఎం చంద్రబాబు గారి ఆలోచనలో నుంచి పి-4 ఉద్భవించిందన్నారు. సంపద కలిగిన కుటుంబాలు అట్టడుగున ఉన్న కుటుంబాలకు అండగా నిలబడటమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. పేదల సాధికారత కోసం చేపడుతున్న ఈ కార్యక్రమంలో ఉన్నత కుటుంబాల వారంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పేద కుటుంబాలను ఆదుకుంటున్న దాతలను ఎమ్మెల్యే రాము అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**కృష్ణ మచిలీపట్నం :(23-02-26 సోమవారం)**

సాధారణ తనిఖీల్లో భాగంగా సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌను తనిఖీ చేసి గోడౌను కు ఉన్న సీలును,అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ను పరిశీలించి రిజిస్టర్ లో సంతకం చేశారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ తనిఖీల్లో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు

# తాను చదువుకున్న పాఠశాల నుండే అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం.




గుమ్మడిదల ఫిబ్రవరి 23 (లక్ష్యం ప్రతిని)

గుమ్మడిదల మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ యువ నేత నరేందర్ రెడ్డి 13వ వార్డు పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాత వాటర్ ట్యాంకు మరియు పైపులు పూర్తిగా పగిలిపోయి విద్యార్థులు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని తన సొంత నిధులతో వాటర్ ట్యాంకు మరియు పైప్ లైన్ ఫిట్టింగ్ తో కలుపుకొని నూతన ఏర్పాటు చేయించారు.

# జిల్లాలో అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**మచిలీపట్నం ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్**

సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్, కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును తనిఖీ చేసి అందులోని ఈవీఎంలను పరిశీలించారు. అనంతరం తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల తో ఎన్నికల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీలో బూతు స్థాయి అధికారులకు రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం చాలా అవసరం ఉందన్నారు.వచ్చే ఏప్రిల్ నెలలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి రాజకీయ పార్టీ వారికి చెందిన బూతు స్థాయి ఏజెంట్లను తప్పనిసరిగా నియమించాలన్నారు. తద్వారా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించుటకు అవకాశం లభిస్తుందన్నారు. ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ కొంతవరకు బూత్ సాయి ఏజెంట్లను నియమించిందని మిగిలిన పార్టీలు కూడా వెంటనే బిఎల్ఎ లను నియమించాలని సూచించారు.ఇప్పుడు బూతు సాయి ఏజెంట్లను నియమించుకోకుండా ఆ తర్వాత ఓటర్ల జాబితా సరిగా లేదని వేలెత్తి చూపడం సరికాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలో ఫారం 6, 7, 8 క్లెయిములకు సంబంధించి మొత్తం 76,170 అర్జీలు అందగా అందులో 73,474 అర్జీలను పరిష్కరించామని, మిగిలిన 2,696 అర్జీలు పురోగతిలో ఉన్నాయన్నారు.జిల్లాలో 1769 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అందులో 32 పోలింగ్ కేంద్రాల స్థలాలను మార్చేందుకు ప్రతిపాదనలు చేశామని, మరో 170 పోలింగ్ కేంద్రాలను నామకరణం మార్చాలని ప్రతిపాదించామని, 73 కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. ఆ ప్రకారం మొత్తం



1842 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు అయ్యే అవకాశం ఉందన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, టిడిపి, బిజెపి, సిపిఐ, వైసీపీ, బీఎస్పీ ల ప్రతినిధులు బియం.వి.దాస్, పివి గజేంద్రరావు, కొడాలి శర్మ, సిలార్ దాదా, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

మాచర్ల పట్టణంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పట్టణంలో మూడు పరీక్షా కేంద్రాలు ఉండగా, ఉదయం 8 గంటలకే ఆయా పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేరుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోని కృష్ణవేణి జూనియర్ కాలేజీ లో 381కి గాను 20మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పల్నాడు జూనియర్ కాలేజీ లో 379కి గాను 35 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ జూనియార్ కళాశాలలో 353కి గాను 36 మంది విద్యార్థులు మొత్తం 1113కి గాను 91 మంది విద్యార్థులు గైర్హాజరై, మొదటి రోజు పరీక్షలకు 1022 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.



పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు

# స్వచ్ఛందగా ఆక్రమణ తొలగించాలి : మున్సిపల్ కమీషనర్ వేణుబాబు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

పట్టణం గుండా వెళ్ళే హైవే రోడ్డు నిర్మాణం జరగుతున్న నేపథ్యంలో ప్రధాన రహదారిపై అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్లు, తాత్కాలిక దుకాణాలు తదితర వాటిని సొంతదారులే తొలగించుకోవాలని లేని పక్షంలో తామే తొలగిస్తామని మున్సిపల్ కమీషనర్ వేణుబాబు తెలిపారు. ఆదివారం బస్టాండ్ సెంటర్ నుండి తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. తొలత కుడివైపున



ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

ఆక్రమణలు తొలగించనున్నారు. జెసిబి సహాయంతో ఆదివారం రోడ్డు మీదకు చొచ్చుకొచ్చిన దుకాణాలు, మెట్లు, ఫ్లెక్సీలు, గుమ్మాలు తదితర వాటిని తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ వేణుబాబు మాట్లాడుతూ ఆక్రమణలను తాము యంత్రాల సహాయంతో తొలిగించటం వలన ఎక్కువ నష్టం జరుగుతుందని, ఎవరికివారు వాటిని తొలగించుకోవాలని సూచించారు.

# టిడిపి పార్టీని బలోపేతం చేయడమే మా లక్ష్యం..!

## - మున్సిపల్ వైస్ చైర్మన్,టిడిపి పట్టణ అధ్యక్షుడు 786 రఫీ.

**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట )ఫిబ్రవరి-23**

తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రధాన కూడలి వార్డుల వద్ద మున్సిపాలి వైస్ చైర్మన్,టిడిపి పట్టణ అధ్యక్షులు 786 రఫీ ఆధ్వర్యంలో "మై టిడిపి యాప్" పోస్టర్లను ఏర్పాటు చేస్తూ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ సూచనలతో సులూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ ఆదేశాల మేరకు ఆధునిక సాంకేతికను కార్యకర్తలకు ప్రజలకు చేరువ చేయాలని ప్రథమ ఉద్దేశంతో "మై టిడిపి యాప్"పోస్టర్లను నాయుడుపేట పట్టణంలోనీ 6,7 ,8,9,10,11,12,15,24 వార్డుల్లో ప్రజలకు కనబడే విధంగా అన్ని చోట్ల ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా స్థానిక కూటమి పార్టీ నాయకులు ప్రజలకు"మై టిడిపి యాప్"గురించి తెలియజేసి మొబైల్ ఫోన్లో ఇన్స్టాల్ చేసి ఆ వార్డులో ఉన్న సమస్యలపై ఎలా వినియోగించుకోవాలో అవగాహన తెలియజేయడం జరిగింది..ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు 786 రఫీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంక్షేమం అభివృద్ధి పై దృష్టి పెట్టడమే కాకుండా ప్రజా సమస్యలను గురించి తెలుసుకోవడానికి"మై టిడిపి యాప్" ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.. "మై టిడిపి యాప్" గురించి ప్రజలు తెలుసుకొని ఆ యొక్క యాప్ లో సమస్యల గురించి నేరుగా తెలియజేస్తే మంత్రి నారా లోకేష్ బాబుకి నేరుగా ఆయన దృష్టికి వెళుతుందని ఈ యాప్ ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు.అంతేకాకుండా కూటమి ప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు అభిమానులు, ప్రజలు తప్పనిసరిగా యాప్ను డౌన్లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,



అవధానం సుధీర్,జువ్వలపాటి మస్తాన్,వినుకొండ ధనంజయ,టిడిపి సీనియర్ నాయకులు మొండం బాబు, పలుకూరు ముత్యాలయ్య,మాజీ వార్డు మెంబర్ నక్కినబోయిన నాగరాజు,నిత్య కృష్ణారెడ్డి,షరీఫ్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రకొండ రహదారి మాత ఉత్సవాలలో పాల్గొన్న

## మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి

### - ప్రభువు ఆశీస్సులు ప్రజలందరి మీద ఉంటాయి ప్రత్తిపాటి.

యడ్లపాడు, ఫిబ్రవరి - 23 (లక్ష్యం న్యూస్)

గ్రామంలో ఉన్న ఎర్రకొండ మీద జరుగుతున్న రహదారి మాత పుణ్యక్షేత్రం ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు. సందర్భంగా స్థానిక గ్రామ విచారణ గురువులు కె సుభాష్ చంద్రబోస్ దృశ్యాలువ పూలదండల తో ప్రత్తిపాటిని ఘనంగా సత్కరించారు. తదనంతరం ప్రతిపాటి ఎర్ర కొండ రహదారి మాతను దర్శించుకున్నారు. తదనంతరం ఫాదర్ సుభాష్ చంద్రబోస్ ప్రత్తిపాటి వారి కుటుంబం పై ఎల్లవేళలా రహదారి మాత కృపా కటాక్షాలు ఉంటాయని ఆయన ప్రార్థన చేశారు.అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ గుంటూరు బిషప్ భాగ్యయ్య నేతృత్వంలో జరుగుతున్న రహదారి మాత ఉత్సవాలలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందని ప్రత్తిపాటి తెలిపారు. క్రైస్తవ సమాజాన్ని ఉద్దేశించి తన సందేశం వినిపించారు. కూటమి ప్రభుత్వం ఉన్నత కాలం రహదారి మాత పుణ్యక్షేత్రంకు సంబంధించి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించటం జరుగుతుందని ప్రత్తిపాటి తెలిపారు. బ్రదర్ సుభాష్ చంద్రబోస్ తన సందేశంతో ప్రభువు ఆశీస్సులు అందించి మీ అందరి జీవితాలలో ఆరోగ్య, సుఖ సంతోషాలతో శాంతిని నింపడానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.బిషప్ భాగ్యయ్య నేతృత్వంలో జరుగుతున్న రహదారి మాత ఉత్సవాలలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమం లో రహదారి మాత భక్తులు ప్రజలు, మహిళలు వేలాదిగా పాల్గొన్నారు





# ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా మీ కోసం కార్యక్రమం నిర్వహణ

## - అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు

### - మీకోసం కార్యక్రమానికి మొత్తం 48 ఫిర్యాదుల స్వీకరణ




**మచిలీపట్నం ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్**

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించటమే లక్ష్యంగా మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఎవరైనా వచ్చి ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని, మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరిస్తూ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ వివి నాయుడు గారు అన్నారు. ఈ ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ గారు జిల్లావ్యాప్తంగా వచ్చిన ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారితో నేరుగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం పూర్తిస్థాయి విచారణ జరిపి, సత్వర పరిష్కారం అందజేస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు లో గల సమస్య తీవ్రత ఆధారంగా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి సత్వర పరిష్కారం అందించాల్సిందిగా తెలిపారు. ఈ రోజు నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు మరియు ఇతర సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే కాకుండా తక్షణ సహాయం అందించడం కృష్ణాజిల్లా పోలీస్ శాఖ యొక్క లక్ష్యమని తెలిపారు.




# మచిలీపట్నంలో అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష



**మచిలీపట్నం ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్**



రాష్ట్రంలో అంగన్వాడి కార్యకర్తలు సహాయకులకు వేతనాలు పెంచాలని ఈ నెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు మార్చి రెండవ తేదీన విజయవాడలో మహాధర్నా జయప్రదం చేయాలని ఎ టి యు సి సి ఐ టి యు ఐ ఎఫ్ టి యు సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిచ్చిన దానిలో భాగంగా ఈరోజు మచిలీపట్నంలో అంగన్వాడీలు నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మద్దతు తెలిపి ఉపన్యాసించడం జరిగినది ఈ కార్యక్రమమును ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం పిలుపు మాట్లాడుతూ అంగనవాడి లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గ్రాడ్యుటి అమలకు గైడ్లైన్ రూపొందించాలని వేతనముతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని అంగనవాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్ రూరల్ తేడా లేకుండా అందరికీ అమలు పరచాలని 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలని తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని ఫిలిప్పు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# ప్రత్తిపాటి చొరవతో ప్రత్యేక శ్రేణి గా చిలకలూరిపేట పురపాలక సంఘం

**- పురపాలక సంఘం కమిషనర్ పి శ్రీహరి బాబు.**



**చిలకలూరిపేట, ఫిబ్రవరి - 23 (లక్ష్యం న్యూస్)**

పట్టణ పురపాలక సంఘమును ప్రత్యేక శ్రేణి పురపాలక సంఘముగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పురపాలక సంగం కమిషనర్ పి. శ్రీహరి బాబు హర్షం వ్యక్తం చేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ, మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తీసుకున్న ప్రత్యేక చొరవ వల్లే కేవలం నాలుగు రోజుల్లోనే ఈ ప్రక్రియ పూర్తయిందని పట్టణ అభివృద్ధిపై ఆయనకున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొంటూ మాజీ మంత్రి శాసనసభ్యులు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**పెరగనున్న ఉద్యోగ అవకాశాలు మెరుగైన సేవలు**

పురపాలక సంఘం హోదా పెరగడం వల్ల పట్టణానికి చేకూరే ప్రయోజనాలను కమిషనర్ తెలిపారు ప్రత్యేక శ్రేణి హోదాతో పట్టణ మౌలిక సదుపాయాల కల్పనకు మరిన్ని నిధులు మంజూరవుతాయి అని ఆయన అన్నారు. పురపాలక సంఘంలో సిబ్బంది సంఖ్య పెరగనుంది, తద్వారా కొత్త ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. అదనపు సిబ్బంది అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు పురపాలక సంఘ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందుతాయని ఆయన వెల్లడించారు. ఈ మార్పుతో చిలకలూరిపేట పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ అభివృద్ధి పథంలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి అంశాల్లో మెరుగైన ఫలితాలు కనిపిస్తాయని కమిషనర్ పి శ్రీహరి బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో నియోజకవర్గం అగ్రస్థానం సాధించాలి

## -అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ: ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్**

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో అవనిగడ్డ నియోజకవర్గం అగ్రస్థానం సాధించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పార్టీ సాధకులకు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సాధకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ సభ్యత్వ నమోదుకు రూ.2 కోట్లు విరాళం అందించి, తొలి సభ్యత్వాన్ని తీసుకున్నారని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకొని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు ముందుకు వచ్చే వారికి పార్టీ సభ్యత్వం ఇవ్వాలని సూచించారు. పార్టీ పోరాటానికి మరింత బలాన్ని అందించి, నవతరంలో ప్రేరణ కలిగించి పార్టీ



సిద్ధాంతాలకి ఆకర్షితులను చేసి సభ్యత్వ నమోదు చేసే సాధకులు చురుకుగా పని చేయాలని సూచించారు. పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకొని, పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే వారికి సభ్యత్వాలు ఇవ్వాలన్నారు. నియోజకవర్గంలో గత ఏడాది అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన బచ్చు కృష్ణ కుమారి, పసుపులేటి రవి కుమార్, బచ్చు వెంకటేష్, పూతబోయిన కరుణ కుమార్, తుటారం మురళి, తుంగల నరేష్, ముమ్మారెడ్డి సురేష్, కూరేటి జగన్ లను అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, అవనిగడ్డ, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, మత్రె గంగయ్య,ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, సిద్దినేని కుమార్ రాజా, కటికల వసంత్, కోడూరు, అవనిగడ్డ, చల్లపల్లి టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, రాజనాల వీరబాబు, బొందలపాటి వీరబాబు, నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ కొండవీటి శివరాం, జిల్లా కార్యదర్శులు గాజుల శంకరరావు, కొండవీటి సునీత, పీఏసీఎస్ చైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, ఏఎంసీ డైరెక్టర్లు, దేవస్థాన డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, సాధకులు పాల్గొన్నారు.

# అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషితో ఘంటసాల మండలం పూషడం గ్రామ ప్రధాన రహదారి నిర్మాణం శరవేగం





ఘంటసాల ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్

పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.కోటీ నలభై లక్షలతో పల్లె పండుగ కార్యక్రమం పురస్కరించుకొని జాతీయ రహదారి-216 నుంచి పూషడం వరకూ మూడు కిలోమీటర్లు ప్రధాన రహదారిలో నూతన తారు రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. తమ గ్రామ ప్రధాన రహదారిని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుకు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంకం మారుతీరావు ధన్యవాదములు తెలిపారు.


# ఘంటసాల మండలంలో అక్రమ కోడి పందేలపై పోలీసుల దాడి



ఘంటసాల ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్

ఘంటసాల మండల పరిధిలో కోడి పందాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు ఘంటసాల ఎస్ ఐ. చందన మరియు వారి సిబ్బంది తో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ప్రదేశంలో పలువురిని అదుపులోకి తీసుకొని, ఒక కోడి పుంజును స్వాధీనం చేసుకున్నారు. ఘటనాస్థలంలో రూ.1,670 నగదు కూడా పట్టుబడినట్లు అధికారులు తెలిపారు.పందేలు నిర్వహణకు ఉపయోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. అక్రమ కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఘంటసాల ఎస్ ఐ. చందన హెచ్చరించారు.స్థానికులు చట్టవిరుద్ధ కార్యక్రమాలపై సమాచారం అందించాలని కోరారు.

# సుబ్బారాయుని సేవలో మల్లాది విష్ణు.





**మోపిదేవి ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్**

తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని విజయవాడ మాజీ శాసనసభ్యులు మల్లాది విష్ణు దర్శించుకున్నారు.దేవస్థానానికి కుటుంబ సమేతంగా వచ్చిన మల్లాది విష్ణు ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం మల్లాది విష్ణు శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. మల్లాది విష్ణుని ఆలయ పండితులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ఆలయ సూపర్నెండెంట్ అచ్యుత మధుసూదనరావు, అఖిలభారత యాదవ సంఘం అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు గొరిపర్తి రవికాంత్ యాదవ్ పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో జోరుగా నకిలీ సిగరెట్లు...?

**- వినియోగదారులను అలవాటును ఆసరాగా చేసుకుని నకిలీ సిగరెట్లు దందా...**




**కారంపూడి. ఫిబ్రవరి 23 లక్ష్యం న్యూస్**

పల్నాడు జిల్లాలో నకిలీ సిగరెట్లు హల్చల్ చేస్తున్నాయని పలువురు విక్రయదారులు గుసగుసలాడుతున్నారు. ఈ క్రమంలో ప్రధానంగా నరసరావుపేట, చిలకలూరిపేట,పిడుగురాళ్ల,మాచర్ల కారంపూడి, దుర్గి ,రెంటచింతలలో, జోరుగా నకిలీ సిగరెట్లు అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారం. విక్రయిదారులు మాట్లాడుకుంటూ డబ్బులు ఇచ్చి నకిలీ సిగరెట్లు అమ్మటమైందని వాపోతున్నారు. నకిలీ సిగరెట్లు సూక్ష్మంగా పరిశీలిస్తే తప్ప అసలు నకిలీ సిగరెట్లు మధ్య తేడా తెలియడం లేదు బంగ్లాదేశ్ కేంద్రంగా తయారైన నకిలీ సిగరెట్లు హైదరాబాద్ తరలించి అక్కడ నుంచి వివిధ జిల్లాలకు నియోజకవర్గాలకు మండలాలకు పెద్ద ఎత్తున నకిలీ సిగరెట్లు తరలిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రధాన కోడలైన సెంటర్లు చూసుకొని టీ స్టాల్ వద్ద రద్దీగా ఉండే చోట్ల కొందరు దుకాణదారులు నకిలీ సిగరెట్లు అమ్ముతున్నట్లు సమాచారం మామూలు సిగిరెట్ కంటే పెట్టకు 20 నుంచి 50 రూపాయల వరకు తగ్గించి విక్రయాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.సరదా సరదా సిగరెట్టు.. ఇది తాగకపోతే నాపై ఒట్టుడఅనే పాత సినిమా పాట ఒకప్పుడు ధూమపాన ప్రియులకు కాలక్షేపంగా ఉండేది. కానీ నేడు అదే సిగరెట్టు ప్రాణసంకటంగా మారుతోంది. పల్నాడు జిల్లా కేంద్రంగా సాగుతున్న నకిలీ సిగరెట్ల వ్యాపారం సామాన్యుల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతోంది. ఏది అసలో, ఏది నకిలీయో తెలియక పొగ తాగుతున్న వారు ఆసుపత్రుల పాలవుతుండటం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.దీనిపై ఉన్నతాధికారులు స్పందించి నకిలీ సిగరెట్లు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# బుట్టా ఫ్యామిలీ దివాలా..!

కర్నూలు, ఫిబ్రవరి 22, (లక్ష్యం న్యూస్ ):
ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ, వ్యాపార రంగంలోనూ అత్యంత సంపన్నురాలుగా పేరుగాంచిన మాజీ ఎంపీ బుట్టా రేణుక ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. ఆమె దంపతులు తీసుకున్న వందల కోట్ల రుణాలు బకాయిలుగా మారడంతో, వారు తాకట్టు పెట్టిన ఖరీదైన ఆస్తులను వేలం వేసేందుకు బ్యాంకింగ్, ఆర్థిక సంస్థలు రంగం సిద్ధం చేశాయి. ముఖ్యంగా ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఈ వేలం ప్రక్రియను చేపట్టింది.బుట్టా రేణుక, ఆమె భర్త బి.ఎస్.నీలకంఠ 2018లో తమ వ్యాపార అవసరాల కోసం ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ నుండి సుమారు రూ. 310 కోట్ల రుణాన్ని తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ వంటి తమ సంస్థల నిర్వహణ కోసం ఈ నిధులను వినియోగించారు. 15 ఏళ్ల కాలపరిమితితో తీసుకున్న ఈ రుణానికి సంబంధించి ప్రారంభంలో కొన్ని వాయిదాలు చెల్లించినప్పటికీ, గత ఐదేళ్లుగా వారు చెల్లింపులను పూర్తిగా నిలిపివేసినట్లు సమాచారం. వడ్డీతో కలిపి ఈ బకాయిలు ప్రస్తుతం రూ. 340 కోట్ల నుండి రూ. 360 కోట్ల వరకు చేరాయివాయిదాలు చెల్లించకపోవడంతో బకాయిల వసూలు కోసం ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ హైదరాబాద్‌లోని అత్యంత విలువైన ప్రాంతాల్లో ఉన్న పలు ఆస్తులను వేలానికి పెట్టింది. హైదరాబాద్ కేపీహెచ్‌పీ కాలనీలో సర్వే నెంబర్ 1009లోని 3823 చదరపు గజాల స్థలాన్ని వేలం వేయడానికి ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ ఫైనాన్స్ బెంగళూరు బ్రాంచి అధికారిక ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం ఆ స్థలంలో మెరీడియన్ స్కూల్ కొనసాగుతుంది. అయితే, మార్చి 24న ఈ స్థలాన్ని ఎల్ఐసీ వేలం వేయబోతోంది. మెరిడియన్ స్కూల్ ఉన్న ఆస్తి కనీసం విలువ రూ.65కోట్లుగా అధికారులు నిర్ణయించారు.బుట్టా రేణుక 2014 సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కర్నూలు ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బుట్టా రేణుక తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించారు. మళ్లీ 2019 ఎన్నికల సమయానికి తిరిగి వైసీపీ గూటికి చేరుకున్నప్పటికీ.. ఆమెకు టికెట్ దక్కలేదు. వైసీపీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించారు. 2024 ఎన్నికల్లోనూ ఆమెకు ప్రత్యక్షంగా పోటీ చేసే అవకాశం రాలేదు. ఆ తరువాత ఆమె క్రియాశీల రాజకీయాల్లో పెద్దగా కనిపించడం లేదు.బంజారాహిల్స్‌లోని సుమారు 5,000 గజాల ఖరీదైన స్థలం వేలానికి వచ్చింది. దీని రిజర్వు ధర సుమారు రూ. 145 కోట్లుగా నిర్ణయించారు. మాదాపూర్‌లోని 7,205 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ప్రముఖ బుట్టా కన్వెన్షన్ సెంటర్ కూడా వేలం జాబితాలో ఉంది. గతంలో కూడా వీటిని వేలం వేయాలని ప్రయత్నించినప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల లేదా వేలం దారుల నుండి స్పందన లేకపోవడం వల్ల ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది.బుట్టా రేణుక కుటుంబం కేవలం రాజకీయాల్లోనే కాకుండా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాల్లో ఒకటిగా పేరుగాంచిన బుట్టా గ్రూప్ ను నిర్వహిస్తోంది. ఈ గ్రూపు పలు రంగాల్లో విస్తరించింది. విద్యారంగం, ఆటోమొబైల్ రంగం, హాస్పిటాలిటీ, రియల్ ఎస్టేట్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోన్నట్లు తెలుస్తోంది. ఇంకా పలు రంగాల్లో వీరికి పెద్దఎత్తున పెట్టుబడులు ఉన్నట్లు సమాచారం.


# రాజ్యసభ ఎన్నికల బరిలో బీఆర్ఎస్

## పార్టీ మారిన ఎమ్మెల్యేలే టార్గెటా ?

హైదరాబాద్ (లక్ష్యం న్యూస్ ):
తెలంగాణలో వచ్చే ఏప్రిల్ 9వ తేదీతో ఇద్దరు రాజ్య సభ సభ్యుల టర్మ్ ముగుస్తుంది. బిఆర్ఎస్ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ కె.ఆర్.సురేష్ రెడ్డి, కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ అభిషేక్ సింగ్వీల పదవీకాలం ముగుస్తోంఇ. దీంతో ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యుల్ రిలీజ్ చేసింది. అయితే రాజ్యసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పోటీ చేస్తుందా లేదా అనే చర్చ పొలిటికల్ సర్కిల్స్ లో జరుగుతోంది.ఇక సంఖ్యా బలం ప్రకారం రెండు రాజ్యసభ స్థానాలు కాంగ్రెస్ పార్టీకి దక్కే అవకాశం ఉంది.ఒక వేళ పోటీ చేయాలని అనుకుంటే గులాబీ పార్టీ వ్యూహం ఎలా ఉంటుంది అనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో ఉన్న సంఖ్యా బలం ప్రకారం ఒక్కో రాజ్యసభ సీటుకు 41 మంది ఎమ్మెల్యేల ఓట్లు కావాలి. అయితే బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు ఓటింగ్ కు దూరంగా ఉంటే ఒక్కో రాజ్యసభ సీటుకు38 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం అనే ఈక్వెషన్స్ తెరపైకి వచాయు.ఇక అధికార కాంగ్రెస్ పార్టీకి 66 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. సీపీఐ ఎమ్మెల్యే ఒకరు,ఎంఐఎంకు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు మద్దతు తెలిపితే హస్తం పార్టీ బలం 74 కు చేరుతుంది.దీంతో నేరుగా రెండు రాజ్యసభ స్థానాలను గెలుచుకోవాలంటే ఇంకో ఇద్దరు ఎమ్మెల్యేల ఓట్లు కాంగ్రెస్ పార్టీకి పడాలి. లేకపోతే రెండవ ప్రాధాన్యత ఓట్లను లెక్కించాల్సి ఉంటుంది. ఒక వేళ రాజ్యసభ ఎన్నికలు జరిగితే బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అభ్యర్థులకు సెకండ్ ప్రయారిటీ ఓటు వేస్తారా అనే దానిపై సస్పెన్స్ నెలకొంది. బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలను గెలిచింది.ఇద్దరు ఎమ్మెల్యేలు మరణించారు. ఉప ఎన్నికల్లో రెండు స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది.ఆ తర్వాత పది మంది ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బిఆర్ఎస్ బలం 27 కు చేరింది ఇక పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. మరోవైపు పది మంది ఎమ్మెల్యేలపై బిఆర్ఎస్ సుప్రీంకోర్టులో అనర్హత పిటీషన్ వేసింది.స్పీకర్ విచారణ చేపట్టి ఏడుగురు ఎమ్మెల్యేలకు క్లిన్ చిట్ ఇచ్చారు. మరో ముగ్గురు ఎమ్మెల్యేలపై తన నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఇరుకున పెట్టే విధంగా రాజ్యసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ తమ అభ్యర్థిని పోటీలో పెట్టే అవకాశం లేకపోలేదని తెలుస్తోంది.
రాజ్యసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ తమ అభ్యర్థిని బరిలోకి దింపితే పార్టీ తరపున విప్ జారీ చేయాల్సి ఉంటుంది.కానీ ఒకవేళ విప్ ను ధిక్కరించినా ఆ ఎమ్మెల్యేపై వేటు పడే అవకాశం లేదు. కానీ పార్టీ తరపున రాజ్యసభ ఎన్నికల పోలింగ్ ఏజెంట్ కు చూపించి ఎమ్మెల్యేలు తమ ఓటు వేయాల్సి ఉంటుంది.దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఎవరికి ఓటు వేశారో గులాబీ పార్టీ తెలుసుకునే అవకాశం ఉంటుంది.ఎమ్మెల్యేలపై వేటు వేయాలని డిమాండ్ చేస్తున్న బిఆర్ఎస్ ఈ అంశాన్ని న్యాయస్థానాల్లో వాడుకోవచ్చని గులాబీ పార్టీ భావిస్తోంది. ఇక విప్ జారీ చేస్తారు. కాబట్టి పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజ్యసభ ఎన్నికల ఓటింగ్ లో పాల్గొనాల్సి ఉంటుంది. మొత్తానికి రాజ్యసభ ఎన్నికల్లో గులాబీ పార్టీ తరపున అభ్యర్థిని కేసీఆర్ పోటీలో ఉంచుతారా లేదా అనేది చూడాలి.

# అటకెక్కిన ఆయేషా మీరా హత్య కేసు

- 18 ఏళ్లు విచారణ జరిపిన పరిశోధనా సంస్థలు
- ఈనెల 17న తెనాలి రానున్న ఆయేషా మేర అవశేషాలు





తెనాలి ఫిబ్రవరి 23 ( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో ) తెనాలికి చెందిన బి ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో, రాష్ట్ర, కేంద్ర ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీలు 18 సంవత్సరాలు, దర్యాప్తు చేసి పురోగతి సాధించలేకపోయారు. ఈ కేసులో కృష్ణాజిల్లా అనాసాగరానికి చెందిన, పిడతల సత్యం బాబును, జైలుకు పంపించారు. హైకోర్టు న్యాయస్థానం సత్యం బాబును నిర్దోషిగా విడుదల చేసింది. అతను నిర్దోషి అని సత్యంబాబు తల్లి, ఆయేషా మీరా తల్లి శంషాద్ బేగం, ఇద్దరూ కలిసి హైకోర్టులో వాదనలు వినిపించటం దేశ చరిత్రలోనే సంచలనం సృష్టించింది. వారి వాదనలు విన్న హైకోర్టు న్యాయస్థానం, అప్పట్లో సత్యంబాబును విడుదల చేసింది. కొద్దిరోజుల క్రితం, ఈ కేసులో పురోగతి లేదని, న్యాయస్థానం తేల్చి చెప్పింది. 2019 డిసెంబర్ లో సిబిఐ తెనాలి వచ్చి ఆయేషామీరా సమాధిని తవ్వి, పరిశోధనకై అవశేషాలు తీసుకువెళ్లిన విషయం తెలిసిందే. ఈనెల 27వ తేదీన ఆయేషా మీరా అవశేషాలను న్యాయస్థానం ఆదేశాల మేరకు తల్లిదండ్రులకు అప్పగించి, చెంచుపేట ఈద్గా లో, బందోబస్తు నడుమ, ఖననం చేయనున్నారు.

# ప్రతి 100 కిలోమీటర్ల పరిధిలో ట్రామా సెంటర్

విజయవాడ, ఫిబ్రవరి 22, (లక్ష్యం న్యూస్ ):
సంకీర్ణ ప్రభుత్వానికి ప్రతి ప్రాణం విలువైనదేనని వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అసెంబ్లీలో నొక్కిచెప్పారు. రాష్ట్ర ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి అనేక చర్యలను ప్రకటించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ.. ముఖ్యంగా 50 పడకల కంటే తక్కువ వైద్య సౌకర్యాలు ఉన్న నియోజకవర్గాలలో ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రభుత్వం సమగ్ర విధానాన్ని రూపొందిస్తోందని అన్నారు.'మొదటి దశలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో 61 నియోజకవర్గాలలో మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని మేం నిర్ణయించాం. అవసరమైన చోట, క్రిటికల్ కేర్ బ్లాక్ యూనిట్లను కూడా ఏర్పాటు చేస్తున్నాం.' అని సత్యకుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సెకండరీ ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడానికి దాదాపు 40 ప్రతిపాదనలు వచ్చాయని సభకు తెలియజేశారు. వీటిలో విజయవాడ శివార్లలోని గన్నవరం, నెల్లూరు జిల్లాలోని కొవ్వూరు, తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు ఉన్నాయి. మంగళగిరి, పిఠాపురంలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను 100 పడకలకు అప్‌గ్రేడ్ చేయడానికి, చింతూరులోని 50 పడకల ఆసుపత్రిని 100 పడకల సౌకర్యంగా విస్తరించడానికి ఇప్పటికే ఆదేశాలు జారీ



చేసినట్టుగా వెల్లడించారు.2014-19లో టీడీపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం 81 ఆసుపత్రులలో పడకల సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించినప్పటికీ, గత ప్రభుత్వం 2019-2024 మధ్య నిర్మాణ పనులను పూర్తి చేయలేదని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆళ్లగడ్డలోని 30 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అప్‌గ్రేడ్ చేయడంతో సహా పెండింగ్‌లో ఉన్న ఈ పనులను సంకీర్ణ ప్రభుత్వం ఇప్పుడు వేగవంతం చేసిందని ఆయన అన్నారు.నాబార్డ్ మద్దతుతో రూ.1,518.80 కోట్ల వ్యయంతో 188 ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సిలలో నిర్మాణ పనులు జరుగుతున్నాయని సత్యకుమార్ తెలిపారు. ఇందులో రూ.111 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని, 60 ఆసుపత్రి భవనాలు ముగింపు దశకు చేరుకున్నాయని వెల్లడించారు.ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 24 క్రిటికల్ కేర్ బ్లాక్ భవనాలు రూ.600 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. వీటిలో 14 పూర్తి దశల్లో ఉన్నాయి. చిత్తూరు, అమలాపురం, అన్నమయ్య, పోలవరం జిల్లాల్లో అదనపు క్రిటికల్ కేర్ బ్లాక్‌ల కోసం రాష్ట్రం కేంద్ర అనుమతిని కోరింది. ప్రతి 100 కి.మీ. రహదారులకు ఒక ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలనే ఇటీవలి కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనను సత్యకుమార్ యాదవ్ ప్రస్తావిస్తూ, ప్రమాద సంబంధిత మరణాలను నివారించడానికి తగిన ప్రదేశాలలో ట్రామా సెంటర్‌లను గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.గుడివాడ నియోజకవర్గంలోని నందివాడ మండలంలోని రుద్రపాక గ్రామంలో కొత్త ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనం నిర్మాణం జరుగుతోందని మంత్రి తెలియజేశారు. రూ.1.94 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో, ఇప్పటివరకు రూ.54 లక్షల విలువైన పనులు పూర్తయ్యాయని అన్నారు.

# కాంగ్రెస్ కు శాపంగా మారుతున్న మజ్లీస్

హైదరాబాద్, ఫిబ్రవరి 23, (లక్ష్యం న్యూస్ ):
తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పార్టీ జోష్ మీదుంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత స్వయంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు ట్విట్టర్ ద్వారా అభినందనలు తెలిపారు. అంతేకాదు తెలంగాణ ముఖ్యనేతలందరినీ ఢిల్లీకి పిలుపించుకుంది హైకమాండ్. రాష్ట్ర మంత్రులందరితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ జాతీయ నాయకత్వాన్ని కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యనేతలతో రాహుల్ గాంధీ చేసిన కామెంట్స్ ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చనీయాంశంగా మారాయి.రాష్ట్ర ప్రభుత్వ పనితీరును అభినందిస్తూనే.. కొన్ని హెచ్చరికలు జారీ చేశారట. ముఖ్యంగా పొలిటికల్‌గా వేసే అడుగుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారట. మరీ ముఖ్యంగా ఎంఐఎం విషయంలో కేర్ ఫుల్‌గా ఉండాలని చెప్పారట. ఆల్ ఆఫ్ సడెన్‌గా రాహుల్ గాంధీ ఈ కామెంట్స్ చేసే సరికి తెలంగాణ రాష్ట్ర నేతల నోట మాట రాలేదట. ఈ సందర్భంగా ఒకరిద్దరు మంత్రులు కలుగజేసుకొని..సర్..స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి వస్తుందని వివరించబోయారట. వెంటనే పార్టీ ఏఐసీసీ చీఫ్ ఖర్గే కలుగజేసుకొని.. మేము చెప్పేది అర్థం చేసుకోండి..అయినా ఈ విషయంపై తర్వాత మరోసారి వివరంగా చర్చిద్దామంటూ విషయాన్ని అంతటితో క్లోజ్ చేశారట.ఎంఐఎం విషయంలో రాహుల్ పర్టిక్యులర్‌గా మాట్లాడే సరికి తెలంగాణ నేతలు ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారట. తెలంగాణలో చాలా చోట్ల దాదాపు 30 నుంచి 40 నియోజకవర్గాల్లో ముస్లిం ఓటర్లు డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా ఉన్నారు. దీంతో ముస్లిం వర్గాన్ని పోలరైజ్ చేయగలిగిన ఎంఐఎంతో ఫ్రెండ్లీగా ఉంటే.. పొలిటికల్‌గా కలిసి వస్తుందనేది తెలంగాణ కాంగ్రెస్ నేతల ఆలోచనగా ఉంది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాస్త కలిసొచ్చిందని భావిస్తున్నారు. నిజామాబాద్‌లో ఎంఐఎంతో కలిసి మేయర్ పీఠాన్ని దక్కించుకున్నారు.గద్వాల్ మున్సిపాలిటీతో మరికొన్ని చోట్ల ఎంఐఎం మద్దతు తీసుకొని మున్సిపాలిటీలను హస్త గతం చేసుకుంది కాంగ్రెస్ పార్టీ. ఇదే దోస్తీ మునుముందు కూడా కంటిన్యూ చేస్తే..రాజకీయంగా మరింత లాభం ఉంటుందని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. కానీ రాహుల్ గాంధీ ఆలోచన మాత్రం అందుకు భిన్నంగా ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఎంఐఎం మొన్నటి వరకు తెలంగాణ వరకు మాత్రమే పరిమితమైన పార్టీ. ఇప్పుడు దేశంలో ఇతర రాష్ట్రాల్లో కూడా పోటీకి నిలుస్తోంది. ఎంఐఎం పోటీ చేస్తుండటంతో ముస్లిం ఓటు బ్యాంకు చీలిపోతుంది. ముస్లిం ఓటర్లు చాలా చోట్లా ఎంఐఎం పక్షాన నిలుస్తున్నారు. అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ముస్లింలు కాంగ్రెస్‌కు సానుకూలంగా ఉంటూ..ఎన్నికల్లో మద్దతుగా నిలుస్తున్నారు. అలాంటి ముస్లిం ఓటు బ్యాంక్..ఈ మధ్య ఎంఐఎం పోటీలో నిలుస్తుండటంతో వారంతా కాంగ్రెస్ నుంచి దూరమవుతున్నారు.మహారాష్ట్ర, బిహార్, ఉత్తరప్రదేశ్, కర్నాటక, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఎంఐఎం పోటీతో కాంగ్రెస్‌కు పొలిటికల్‌గా భారీ నష్టం జరిగిందన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఎంఐఎం పోటీ బరిలో ఉన్నచోట్ల మెజారిటీ హిందువులు బీజేపీవైపు మొగ్గు చూపుతున్నారట. దీంతో ఎంత బలంగా పోరాడినా కాంగ్రెస్‌కు పాజిటివ్ రిజల్ట్స్ రావడం లేదంటున్నారు. ఎంఐఎం.. ఓట్లు చీలుస్తుండటంతో బీజేపీకి మేలు జరుగుతుందని..అందుకే ఎంఐఎం విషయంలో సాఫ్ట్ కార్నర్ వద్దని చెబుతున్నారట రాహుల్.తెలంగాణలో కూడా ఎంఐఎం మొన్నటి వరకు ఓల్డ్ సిటీకి మాత్రమే పరిమితమై ఉండేది. కానీ ఈ మధ్య ముస్లిం డామినేషన్ ఉన్న ప్రాంతాల్లో కూడా బరిలో నిలుస్తుంది. మున్సిపల్ ఎన్నికల్లో చాలా చోట్ల ఎంఐఎం పోటీ చేసింది. ఎంఐఎం ఎక్కడ ఎక్కువ పోటీ చేస్తుంటే..అక్కడ బీజేపీ అంత బలంగా నిలదొక్కుకుంటుంది. నిజామాబాద్‌లో మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ, ఎంఐఎం మధ్య పోటీ ఏర్పడింది. మొదటి ఒకటి, రెండు స్థానాల్లో ఈ రెండు పార్టీలే నిలిచాయి. ఎంఐఎం ఆఖరికి మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరిస్తుండటంతో రాహుల్ గాంధీ ఆందోళన చెందుతున్నారట. ఆఖరికి గద్వాల్ లాంటి చోట్ల ఆ పార్టీ ఖాతా తెరవగలిగింది.ఇలాంటి పరిణామాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని రాహుల్ గాంధీ సూచించారట. ఎంఐఎం ఇలాగే ముందుకు వెళ్తే..తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతుందని హెచ్చరించారట. రాహుల్ గాంధీనే స్వయంగా ఎంఐఎం విషయంలో అలర్ట్ గా ఉండాలని చెప్పడంతో తెలంగాణ కాంగ్రెస్‌లో సరికొత్త చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా ఉన్న ఎంఐఎం విషయంలో మునుముందు ఎలాంటి పాత్ర పోషించాలనే దానిపై ముఖ్యనేతలు తర్జనభర్జన పడుతున్నారట. రాహుల్ మాటతో భవిష్యత్‌లో ఎంఐఎంతో ఫ్రెండ్షిప్‌ను వదులుకుంటారా..? లేక పొలిటికల్‌గా తప్పని పరిస్థితిలో కలిసి నడుస్తారా అనేది చూడాలి.

# అటా..ఇటా..? కారా?హస్తమా.. ?

## - సందిగ్దంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం

సంగారెడ్డి(లక్ష్యం న్యూస్ ):
బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కారు దిగి హస్తం గూటికి చేరిన విషయం తెలిసిందే.
వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్ రెడ్డి పేరుతో ఉన్న క్రషర్ల వద్ద తనిఖీలు చేయడం, ఈడీ దాడులు జరగడం, ఆ పై మధుసూదన్ రెడ్డి అరెస్టు, రూ. 300 కోట్ల మేర క్రషింగ్ లో అక్రమ మైనింగ్ జరిగిందని అధికారులు గుర్తించడం ఈ వరుస వివాదాలతో మహిపాల్ రెడ్డి అప్పట్లో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. తన సోదరుడు మధుసూదన్ రెడ్డిమనోవేదనకు గురై కన్నీళ్లు పెట్టుకున్న సందర్భం కూడా లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఏనాడూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న దాఖలాలు లేవని కనీసం ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ వచ్చినా వెళ్లకుండా నిమ్మకుండిపోయారు. ఇదే క్రమంలో పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినా ఏనాడు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులను దూరం పెడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోని పెట్టకుండా మాజీ సీఎం కేసీఆర్ ఫోటోని ఎందుకు పెట్టారని ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోని ఏర్పాటు చేసి కార్యాలయంలోని ఫర్నిచర్ ను ధ్వంసం చేయడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ ప్రారంభమైంది. మరోవైపు పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కేసు వేయడంతో ఎక్కడ అనర్హుడిగా తన సభ్యత్వం రద్దు అవుతుందోనని భయంతో తిరిగి బి ఆర్ ఎస్ లో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ధ్వంసం చేసి గలాటా సృష్టించిన కాంగ్రెస్ నాయకుల తీరుకు స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సీఎం ఫోటో పెట్టుకోవడం తన ఇష్టమని మాజీ సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ఆయన ఫోటో ఉంటే తప్పేమిటని ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. గుమ్మడిదల మండలంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ విషయమై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు ఇవ్వాలని కోరగా తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని చెప్పింది ఎవరని అదొక పార్టీనా మీరు ఒక నాయకులేనా అంటూ దూషించడం పై కాంగ్రెస్ నాయకులు ఖంగు తిన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన ఘటనలతో మనస్థాపానికి గురైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని విశ్వసనీయ సమాచారం. అప్పట్లో జరిగిన అసెంబ్లీలో మాజీ సీఎం కేసీఆర్ ను పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కలవడంతో తిరిగి గులాబీ గూటికి చేరతారా అని ప్రచారం జోరుగా సాగింది.
ఇక బీఆర్ఎస్ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ లో నిర్వహించిన రజతోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసిఆర్ సమక్షంలో చేరాలని నిర్ణయించుకున్నప్పటికీ అది కూడా వాయిదా పడింది. కాంగ్రెస్ పార్టీతో అంటి ముట్టనట్టు ఉంటున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కాకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు సమావేశంలో సూచించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇక బీఆర్ ఎస్ ను విడిచి వెళ్లిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకోమని కేటీఆర్, హరీష్ రావులు స్పష్టం చేశారు. మరి కాంగ్రెస్ , బీ ఆర్ ఎస్ లు వద్దంటే గూడెం మహిపాల్ రెడ్డి భవిద్యత్తు ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది. .

# సంత్ గాడ్గే బాబా చూపిన స్వచ్ఛతనే ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న స్వచ్ఛభారతకు పునాది

## రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు బిట్రా వెంకట శివన్నారాయణ



**గుంటూరు సిటీ -ఫిబ్రవరి :23(లక్ష్యం న్యూస్ ):** ఈరోజు సంత్ గాడ్గే బాబాగా 150వ జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షులు తురకా రామారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగిది.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, స్వచ్ఛతే దైవం, సమాజమే కుటుంబం అని సంత్ గాడ్గే బాబా సందేశం. తన జీవితన్నే వస్త్రాంగా మార్చుకున్నారని అయిన ఈ సందర్భంగా తెలియ చేసారు దీనిలో భాగంగా స్థానిక జన్మభూమి నగర్ రజక సామజిక వర్గీయులను ఘనంగా సన్మానిచుకోవడం మరియు స్థానికంగా ఉన్న ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో ఉన్న మొక్కలను గడ్డిని తీసివేసి స్వచ్ఛ కార్యక్రమం చేయటం జరిగింది.ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిధిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బిట్ర శివన్నారాయణ విచ్చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సంత్ గాడ్గే బాబా చూపిన స్వచ్ఛత, సామాజిక న్యాయం, సమాన అవకాశాల మార్గమే నేడు భారతీయ జనతా పార్టీ చేస్తున్న స్వచ్ఛ భారత్ కు పునాది అని అన్నారు.. సమాజంలో చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలన్న అంత్యోదయ భావనకు ఆయన జీవితం సజీవ ఉదాహరణ" అని తెలిపారు.గ్రామాల పరిశుభ్రత, ప్రజల్లో ఆత్మగౌరవం, విద్యపై అవగాహన కల్పించడంలో సంత్ గాడ్గే బాబా చేసిన సేవలు దేశ నిర్మాణానికి దిశానిర్దేశం చేశాయని పేర్కొన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న స్వచ్ఛ భారత్, సామాజిక సాధికారత కార్యక్రమాలు సంత్ గాడ్గే బాబా ఆశయాలకు ప్రతిరూపం" అని,కుల వివక్ష, అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి రాజకీయాలకు మార్గదర్శకమని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం సామాజిక సమరసత, సమాన హక్కులు, అభివృద్ధి అనే మూడు స్థంభాలపై దేశాన్ని ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. సామాజిక సంస్కరణల మహానుభావుడు,స్వచ్ఛత సమానత్వాలకు ప్రతికగా నిలిచారు అని అన్నారు. ఆయన మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలోని షేన్ గావ్ గ్రామంలో 1876 లో పేబ్రవరి 23 న జన్మించారు. ఈ సమాజం కోసం తన 29వ సంవత్సరంలో అన్ని వదిలేసి సన్యాసం స్వీకరించి సమాజ సేవకై తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడని అన్నారు. 150 పైబడీ ధర్మశాలలు, గోశాలలు, పాఠశాలలు, అనాధ శరణాలయాలు, ఆసుపత్రులు విద్యార్థులకు వసతి గృహాలు నిర్మించారు. అనంతరం గా 51 సంవత్సరాలు పాటు నిరంతరం గ్రామ గ్రామాలు తిరుగుతూ పరిశుభ్రత విద్య సామాజిక న్యాయం కోసం వారు పనిచేశారని, సంచార సన్యాసిగా ఊరు ఊరు తిరుగుతూ తానే స్వయంగా గ్రామ గ్రామాన్ని శుభ్రం చేసేవారు. అదేవిధంగా పరిశుభ్రత కొరకు తన జానపద రచనలతో చేస్తూ కుల వివక్షత, మరియు చెడు వ్యసనాలు అయినా మద్యపానం, ధూమపానం పై అవగాహన కల్పిస్తూ సామాజిక మార్పు కు నాంది పలికారని అన్నారు.యువత సంత్ గాడ్గే బాబా ఆశయాలను ఆచరణలో పెట్టి, సేవా భావంతో రాజకీయాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వారి జయంతి సందర్భంగా మనమందరం ఆయన ఆశయాలను పాలనలో, రాజకీయాల్లో అమలు చేయడమే నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో గుంటూరు జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీ చెరుకూరి తిరుపతి రావు,స్థానిక కార్పొరేటర్ సాంబిరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చరక కుమార్ గౌడ్, జోనల్ ఇన్చార్జి తుల్లిమిల్లి రామకృష్ణ, ఐటీ సెల్ కన్వీనర్ జూపూడి ఆదిత్య, సోషల్ మీడియా కన్వీనర్ పేరేచర్ల గోపి, మీడియా కన్వీనర్ వంకాయలపాటి మోహన్ బాబు, ఉపాధ్యక్షులు కామేపల్లి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు పల్లపు విజయ్ కుమార్, పాల్గొన్నారు.

# అనంతబాబు అడ్డంగా ఇరుక్కున్నట్టేనా?

రాజమండ్రి, ఫిబ్రవరి 22, (లక్ష్యం న్యూస్ ):
ఏపీ పాలిటిక్స్‌లో సంచలనం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ట్విస్టులే ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. నాలుగేళ్లుగా ఎన్నో మలుపులు తిరుగుతూ వస్తున్న మర్డర్ కేసుపై..లేటెస్ట్‌గా సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. అప్పట్లో ఈ కేసు విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దర్యాప్తు సంస్థలు, నిందితుడు ఒక్కటైనట్లుగా బిహేవ్ చేశారని మండిపడింది. దర్యాప్తులో పోలీసుల తీరును తప్పుబట్టిందినిందితుడితో పోలీసులు ఇప్పటికీ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నట్లు కనిపిస్తోందని..ఇంత దారుణంగా వ్యవస్థలు నిర్వీర్యం అవుతుంటే డీజీపీ, ఎస్పీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది కోర్టు. అనంతబాబుకు బెయిల్ వచ్చేలా ఉద్దేశపూర్వకంగానే ఛార్జిషీట్ దాఖలు వేయడంలో ఆలస్యం చేశారని, నిందితుడితో పోలీసులు కుమ్మక్కైనట్లు స్పష్టం అవుతుందని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నవంబర్ 18లోపు ట్రయల్ కోర్టు విచారణను పూర్తి చేసి, కేసు విచారణ కోసం మార్చి 31 లోగా హైకోర్టు ఒక సీనియర్ జ్యుడిషియల్ ఆఫీసర్‌ను ప్రత్యేకంగా నియమించాలని కూడా ఆదేశించింది కోర్టు. 2022 మే 19న ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య జరిగింది.ఈ కేసులో ఆరోపణలు ఫేస్ చేస్తున్న అనంతబాబు బెయిల్ మీదున్నారు. ఇప్పుడాయన అజ్ఞాతంలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. హత్యలో అనంతబాబు భార్య ప్రమేయం ఉందని ఆరోపించిన సిట్..చార్జిషీట్‌లో ఆమెను ఏ-2గా పేర్కొంది. ప్రస్తుతం అనంతబాబు సతీమణి లక్ష్మీదుర్గ కూడా పరారీలో ఉన్నట్లు చెబుతున్నారు. అయితే నిందితుడు 2022 నుంచి మధ్యంతర బెయిల్ మీదున్నా..ఇప్పటికీ దర్యాప్తు పూర్తి కాకపోవడం ఏంటంటూ సుప్రీంకోర్టు మండిపడింది.ఇది పోలీసుల నిర్లక్ష్యం కాకపోతే మరేమిటని కూడా ప్రశ్నించింది. సాక్షులను బెదిరించడానికి ప్రయత్నించినా, ఆధారాలను మాయం చేయాలని చూసినా బెయిల్ రద్దు చేస్తామని హెచ్చరించింది కోర్టు. అయితే లేటెస్ట్‌గా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలతో నాడు ఈ కేసు దర్యాప్తులో కీలకంగా పనిచేసిన పోలీసుల చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈ ఘటన జరిగినప్పుడు కాకినాడ జిల్లా ఎస్పీగా ఉన్న రవీంద్రనాథ్‌రెడ్డితో పాటు..అప్పటి అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీలు భీమారావు, మురళీ, సీఐ మురళీకృష్ణరెడ్డిపై వేటు తప్పదని పోలీస్ శాఖలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.కీలక పోలీస్ ఆఫీసర్లు.. డ్రైవర్ సుబ్రహ్మణ్యం మర్డర్‌ను.. అనుమానాస్పద హత్యగా నమోదు చేయడానికి ప్రయత్నించారన్న ఆరోపణలు ఉన్నాయి. బాధితులు, దళిత సంఘాల ఆందోళనలతో కేసును హత్య కేసుగా మార్చారు. కానీ, అనంతబాబును అరెస్ట్ చేయడానికి కనీసం ప్రయత్నం చేయలేదని అప్పట్లో పెద్ద దుమారం నడిచింది. పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు రావడంతో తప్పని పరిస్థితుల్లో అనంతబాబును అరెస్ట్ చేశారన్న విమర్శలు వచ్చాయి.అనంతబాబు అరెస్టు సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు కాంట్రవర్సీ అయింది. నిందితుడిగా ఆరోపిస్తున్న వ్యక్తిని జిల్లా ఎస్పీ అనంతబాబు గారు అని సంబోధించడం హాట్ టాపిక్ అయింది. హత్య జరిగిన ఘటనా స్థలిలో సీసీ ఫుటేజీలను..నిందితుల కాల్ రికార్డులు సేకరించలేదని..గూగుల్ టేకవుట్ కోసం సకాలంలో ప్రయత్నించాల్సి ఉన్నా, కావాలని లేట్ చేశారని ఎన్నో అలిగేషన్స్ ఉన్నాయి. హత్య తర్వాత అనంతబాబు నుంచి పోలీసులు సీజ్ చేసిన ఫోన్‌ను ఇప్పటికీ ఓపెన్ చేయలేదని అంటున్నారు.పైగా అనంతబాబుకు నేర చరిత్ర లేదంటూ చార్జిషీటులో మెన్షన్ చేసి..బెయిల్ రావడానికి మార్గం సుగమం చేశారన్న విమర్శలు వచ్చాయి. ఫైనల్‌గా ఇప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలతో కేసు దర్యాప్తు మరింత స్పీడప్ అయ్యే అవకాశం ఉంది. కోర్టు అనంతబాబు బెయిల్‌ను కంటిన్యూ చేయడంతో..ఏ-2గా ఉన్న ఆయన భార్య లక్ష్మీదుర్గను అరెస్ట్ చేసేందుకు పోలీసులు రెడీ అవుతున్నట్లు టాక్ నడుస్తోంది. ఇక అప్పటి పోలీస్ అధికారులపై వేటు వేస్తారన్న ప్రచారం కూడా ఊపందుకుంది. అనంతబాబు డ్రైవర్ హత్య కేసు ఇంకా ఎన్ని మలుపులు తీసుకుంటుందో.? ఏం జరగబోతుందో వేచి చూడాలి మరి.

# జెన్ జీ టీమ్ తయారు చేస్తున్న జనసేన

కాకినాడ, ఫిబ్రవరి 22, (లక్ష్యం న్యూస్ ):
ఒక్క సీటుతో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి.. చట్టసభల్లోకి అడుగు పెట్టింది జనసేన. ఏకంగా 21 సీట్లతో కింగ్ మేకర్‌గా కూటమిలో కొనసాగుతోంది. అయితే ఈ ఏడాదిన్నర కాలంగా ప్రభుత్వం, పాలనపైనే ఫోకస్ పెట్టిన జనసేనాని..ఇప్పుడు పార్టీ పటిష్టత కోసం సీరియస్ కాన్సన్‌ట్రేషన్ చేశారు. గ్రౌండ్ లెవల్‌లో క్యాడర్ బలోపేతం కోసం ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికంటే మరింత బలపడి టీడీపీ, వైసీపీతో సమానంగా స్ట్రాంగ్ ఫోర్స్‌గా నిలబడాలన్నది పవన్ వ్యూహంగా కనిపిస్తోంది. ఇంతకాలం పార్టీ బలోపేతంపై పెద్దగా ఫోకస్ చేయని పవన్..ఫ్యూచర్ పాలిటిక్స్‌ను దృష్టిలో పెట్టుకుని గ్రాస్ రూట్ లెవెల్ నుంచి రాష్ట్ర స్థాయి దాకా జనసేనను పటిష్టం చేయాలని డిసైడ్ అయ్యారట. పవర్‌లో ఉన్నాం కాబట్టి.. పార్టీని స్ట్రెంథెన్ చేసేందుకు ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారట.పవన్ కోసం పనిచేస్తున్న లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. పార్టీకి అంతో ఇంతో క్యాడర్ ఉంది. కానీ సంస్థాగతంగా జనసేనకు బలమైన పునాదులు లేవు. గ్రామ, మండల, జిల్లా కమిటీలు స్ట్రాంగ్‌గా లేని పరిస్థితి. పైగా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై.. వైసీపీ, టీడీపీ వెంట నడుస్తున్నట్లుగా జనసేనకు బ్యాక్ బోన్‌గా నిలుస్తున్న ఫిక్స్‌డ్ ఓటర్లు కూడా లేరు. ఇప్పటికే ఓటర్లుగా ఉన్న వారిలో మెజార్టీ ప్రజలు పార్టీల వారీగా విడిపోయిన పరిస్థితి. ఏ పార్టీకి సంబంధం లేని వారు పరిస్థితులను బట్టి..ఓసారి వైసీపీకి, మరోసారి టీడీపీకి మద్దతు తెలుపుతుంటారు. అయితే జనసేనకు కూడా వైసీపీ, టీడీపీ లాగా ఒక బలమైన వర్గాన్ని వెన్నుముకగా మార్చుకోవాలన్నది పవన్ ఆలోచన అంటున్నారు. జెన్ జీ సెంట్రిక్‌గా పాలిటిక్స్ చేస్తూ.. 20, 25 ఏళ్లలోపు వారిని జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులు అయ్యేలా చేయాలనేది పవన్ వ్యూహమంటున్నారు.రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే పవన్ స్ట్రాటజీ సిద్ధం చేస్తున్నారట. పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని, జెన్ జీ ఆలోచనలను అర్థం చేసుకోవాలని లీడర్లకు నొక్కి చెప్తున్నారట పవన్. కూటమితో సమన్వయం, యువత ఆకాంక్షలు, ప్రజలతో సన్నిహిత సంబంధాలతో జనసేన మరోసారి ప్రభంజనం సృష్టించేలా పవన్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారట. ప్రత్యేకంగా జెన్ జీ తరం సరికొత్తగా ఆలోచిస్తోందని..వారిని పార్టీకి దగ్గర చేయాలనేది సేనాని ఆలోచనగా చెబుతున్నారు.జెన్ జీ అన్నది ఇప్పుడు వరల్డ్ వైడ్‌గా హాట్ టాపిక్‌గా ఉంది. పలు దేశాల్లో ప్రభుత్వాల తీరు నిరసిస్తూ తిరుగుబావుటా ఎగరవేస్తూ జెన్ జీ సత్తా చాటుతోంది. యువ కెరటాలై కన్నెర్ర చేస్తూ ప్రభుత్వాలకు వణకు పుట్టిస్తున్నారు. ఈ మధ్య దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు జెన్ జీ గురించే ఎక్కువగా మాట్లాడుతున్నాయి. దేశంలోని జెన్ జీ నిర్మాణాత్మకమైనదని ఇటీవలే ప్రధాని మోదీ కూడా కామెంట్స్ చేశారు. 1997 నుంచి 2012 మధ్య జన్మించిన జనరేషన్‌ను జెన్ జీగా పిలుస్తారు. సోషల్ మీడియా వేదికల ద్వారా రూపుదిద్దుకున్న మొదటి నిజమైన డిజిటల్ తరంగా చెబుతారు. అలాంటి జెన్ జీలను తమ వైపునకు తిప్పుకోవాలనేది జనసేన ప్రత్యేక కార్యాచరణగా ఉంది.ఏపీ రాజకీయాల్లో..అయితే టీడీపీ లేకపోతే వైసీపీ అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఏపీలో థర్డ్ ఫోర్స్‌గా జనసేన దూసుకుని రావడానికి ఇదే సరైన సమయమని..అందుకు యువతను ఆయుధంగా మల్చుకోవాలనేది పవన్ ప్లాన్‌గా చెబుతున్నారు. టీడీపీకి ఎప్పటి నుంచో బలమైన క్యాడర్ గ్రౌండ్ లెవల్ వరకు ఉంది. విపక్షంలో ఉన్న వైసీపీకి కూడా చెప్పుకోదగ్గ బలమే ఉంది. అయితే ఫ్యాన్ పార్టీ క్యాడర్, లీడర్లలో ఉన్న స్తబ్దతను తమ పార్టీ ఎదుగుదలకు అనువుగా మార్చుకోవాలని జనసేన చూస్తోందట. 2029 ఎన్నికల నాటికి ఏపీలో మూడో అతి పెద్ద పొలిటికల్ ఫోర్స్‌గా నిలబడాలనే ప్లాన్‌తో జెన్ జీకి ఆకర్షించేలా పావులు కదుపుతున్నారట. అంతకంటే ముందే లోకల్ బాడీ ఎన్నికల్లో తన సత్తాను చాటితే..వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేలను గెలిపించుకోవడం ఈజీ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారట.స్థానిక సంస్థల్లో, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యువతకు అవకాశం ఇచ్చి రోల్ మోడల్‌గా నిలవాలన్నది జనసేన ప్లాన్ అంటున్నారు. 20, 25 ఏళ్లలోపు యువకులను తమ పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షిస్తే..తమకు సాలిడ్ ఓట్ బ్యాంకు ఉండటమే కాదు..పార్టీకి బలమైన పునాదులు పడుతాయని భావిస్తున్నారట. భవిష్యత్ అంతా యువతే కాబట్టి..పైగా జెన్ జీ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసేలా..జెన్ జీల సెంట్రిక్‌గా ఫ్యూచర్ ప్లాన్లు తయారు చేస్తున్నారట.ఓవైపు వైసీపీ వీక్ అయిన చోట తాము ఆల్టర్నేట్‌గా బలపడాలనే స్కెచ్‌తో పాటు..మిగతా పార్టీలతో సమానంగా తమకు డెడికేటెడ్ ఓటు బ్యాంకును తయారు చేసుకునే స్కెచ్ వేస్తున్నారట. జనసేన ప్రజల కోసం పనిచేస్తుందని..ఆ పార్టీలోకి వెళ్తేనే రాజకీయ అవకాశాలు దక్కుతాయని యువతకు నమ్మకం కలిగించేలా సరికొత్త మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తున్నారట. జెన్ జీస్‌ను అట్రాక్ట్ చేసేలా పవన్ వేస్తున్న వ్యూహాలు ఎంత వరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# పాఠశాలల్లో శక్తి టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

తిరుపతి (లక్ష్యం న్యూస్ ):
జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యం మరియు సైబర్ అవగాహన పెంపొందించుటకు శక్తి టీం ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ రోజు దుర్గసముద్రం ప్రాంతంలోని జిఖ హై స్కూల్ విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడి నిర్వహణపై సమగ్రంగా వివరించబడింది. పరీక్షల భయం, మార్కుల ఒత్తిడి వంటి సమస్యలను ఎలా ఎదుర్కోవాలి, జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ధైర్యంగా ఎలా తట్టుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ ఆత్మహత్య వంటి ఆలోచనలకు దూరంగా ఉండాలని, సమస్యలకు పరిష్కార మార్గాలు ఎన్నో ఉన్నాయని స్పష్టం చేశారు.అదేవిధంగా సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, లోన్ యాప్ మోసాలు, గుర్తుతెలియని లింకులు క్లిక్ చేయడం వల్ల కలిగే నష్టాలు, గుర్తుతెలియని వీడియో కాల్స్ లిఫ్ట్ చేయకూడదని, సోషల్ మీడియా యాప్స్ (ఎనిబబిజీణతీజీఎ, ఈజీఇవఎనీనీని) అధిక వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై వివరణాత్మకంగా తెలిపారు,సెల్ ఫోన్‌ను అధికంగా ఉపయోగించడం వల్ల చదువుపై, ఆరోగ్యంపై కలిగే ప్రభావాలను ఉదాహరణలతో వివరించారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల చట్టపరమైన శిక్షలు మరియు భవిష్యత్తుపై కలిగే తీవ్ర ప్రభావాలను తెలియజేస్తూ, డ్రగ్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1972, సైబర్ మోసాల నివేదికకు 1930, పోలీస్ హెల్ప్ లైన్ 112 వంటి అత్యవసర నంబర్ల గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా మల్లంగుంట ప్రాంతంలోని బెన్నీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి స్పష్టమైన అవగాహన కల్పించబడింది. పిల్లలు తమపై ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినప్పుడు వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు.గుర్తుతెలియని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండటం, ఇంటి చుట్టుపక్కల కొత్త వ్యక్తులు వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండటం, వారు ఇచ్చే తినుబండారాలు స్వీకరించకూడదని హెచ్చరించారు.చైల్డ్ అబ్యూస్, చైల్డ్ లేబర్ వంటి చట్టవిరుద్ధ చర్యలపై అవగాహన, మొబైల్ ఫోన్ల అధిక వినియోగం, మొబైల్ గేమ్స్, తెలియని లింకులు క్లిక్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలపై విద్యార్థులకు చైతన్యం కల్పించడంతో పాటు . క్రమశిక్షణ, నైతిక విలువలు పాటించడం ద్వారా జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవచ్చని సూచించారు.జిల్లా పోలీస్ శాఖ విద్యార్థుల భద్రత మరియు భవిష్యత్ శ్రేయస్సు దృష్ట్యా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ఉంటుందని తెలిపారు.

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

రాయచోటి, ఫిబ్రవరి 23: (లక్ష్యం న్యూస్ ):
రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలోని చురుగ్గా సాగుతున్న పలు దేవాలయాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మౌర్య రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం లోని అన్ని మండలాలలో పలు ఆలయాలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి చొరవ తీసుకొని ప్రభుత్వము అటు శ్రీవాణి ట్రస్టు ద్వారా ఆలయాల నిర్మాణానికి నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా మంత్రి రాంప్రసాద్ రెడ్డి తన సొంత ఖర్చులతో పలు ఆలయాలకు విగ్రహాలను ఉత్సవమూర్తులను అందజేసి తెలిపారు .ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేవాలయాల అభివృద్ధికి విలువగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని పనులు పూర్తయిన వెంటనే బిల్లులను కాంట్రాక్టర్లకు అందజేస్తున్నట్లు వివరించారు .చిన్నమండెం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నందు నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టీడీపీ యువ నాయకుడు మిన్నం రెడ్డి.మౌర్యా రెడ్డి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి యువ నాయకులు..ఈ కార్యక్రమంలో మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు ఆలయ అర్చకులు ధర్మకర్తలు పాల్గొన్నారు.మండలంలోని సిబ్యాల గ్రామం లో గల శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో జరిగిన వర వారి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసినటీడీపీ యువ నాయకుడు మిన్నం రెడ్డి మౌర్య రెడ్డి . ఈ కార్యక్రమంలో రాయచోటి మండల టిడిపి అధ్యక్షుడు గండికోట సుధాకర్ మరియు మండల గ్రామ టిడిపి నాయకులు జాకిర్,మదన్ మోహన్,రాజు తదితరులు పాల్గొన్నారు..శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలలో సోమవారం మిన్నం రెడ్డి.మౌర్య రెడ్డి పాల్గొన్నారు వీరభద్ర స్వామిని మౌర్య రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ అధికారులు మోరియా రెడ్డిని ఆలయ మర్యాదలతో సత్కరించారు బ్రహ్మోత్సవాలకు కర్ణాటక రాష్ట్ర భక్తులు మరియు ఆలయ అధికారులు. ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేశారని కితాబు ట సందర్భంగా వారు ఇచ్చిన విందులో పాల్గొన్న టిడిపి యువ నాయకుడు మిన్నం రెడ్డి మౌర్య రెడ్డి...ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మదన్మోహన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె టీడీపీ మండలాధ్యక్షుడు మదన్మోహన్ మరియు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.మండలంలోని సరస్వతిపల్లె గ్రామం లో గల టిడిపి నాయకుడు బాబు ల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా వారు ఇచ్చిన విందులో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి యువ నాయకుడు మిన్నం రెడ్డి మౌర్య రెడ్డి...ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ రెడ్డి మరియు గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# వైసీపీకి తలనొప్పిగా స్లోగన్

విజయవాడ, ఫిబ్రవరి 23, (లక్ష్యం న్యూస్ ):
సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం? ఇది సిగరెట్ ప్యాకెట్ పైనే ఉంటుంది. చాలామందిని ఆలోచింపజేస్తుంది కూడా. అయితే సిగరెట్ కు ఎడిక్ట్ అయినవారు మానుకో లేరు కానీ.. ఈ స్లోగన్ చదివిన వారు మాత్రం కాస్త దూరంగానే ఉంటారు. అయితే రాజకీయంగాను ఇప్పుడు అదే స్లోగన్ వినిపిస్తోంది. సాధారణంగా పొలిటికల్ స్లొగన్స్ బలంగా వెళ్తాయి ప్రజల్లోకి. అప్పట్లో జగన్మోహన్ రెడ్డి విషయంలో.. రావాలి జగన్.. కావాలి జగన్ అనే స్లోగన్ బలంగా వెళ్ళింది ప్రజల్లోకి. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు దోహద పడింది. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అనే నినాదం తో ముందుకు వెళ్ళింది తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల్లో. ఘనవిజయం సొంతం చేసుకుంది. పొలిటికల్ స్లొగన్స్ తో పాటు రాజకీయ పార్టీల పాటలు ఇప్పుడు చాలా ప్రభావితం చేస్తున్నాయన్నమాట.మరోవైపు తాజాగా ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఒక పొలిటికల్ స్లోగన్ ను బయటకు తీశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో ఆరోగ్యానికి హానికరం అనే ట్యాగ్ ను జత చేశారు. ఈ రాష్ట్రానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హానికరం అన్న మాట అనేసారు. అది ఇప్పుడు టిడిపి కూటమి శ్రేణుల్లోకి బలంగా వెళ్ళింది. తటస్థులతో పాటు వైసిపి వ్యతిరేకులకు ఎంతగానో ఆకర్షిస్తోంది ఈ నినాదం. వైసిపి హయాంలో.. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి సైకో అని వ్యాఖ్యానించారు. వైసీపీ నుంచి అనుకున్న స్థాయిలో దీనిపై రియాక్షన్ రాలేదు. క్రమేపి ఈ సైకో అనే పదం కూటమి పార్టీల వాడుక అస్త్రంగా మారిపోయింది. సామాన్యులు సైతం సైకో నినాదంతో వైసిపి చర్యలను తప్పుపట్టేవారుజగన్ పాలనలో రాష్ట్రం 20 ఏళ్ల పాటు వెనక్కి వెళ్ళిపోయింది అనే మాట కూడా ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. సంక్షేమం పేరుతో అభివృద్ధిని మరుగున పడేసారన్న విమర్శ ఉంది. అప్పట్లో బీజేపీ నేత పురందేశ్వరి జగన్ చేసిన అప్పులను ప్రస్తావించారు. పెద్ద ఎత్తున విమర్శలు చేయడంతో.. అప్పుల ప్రభుత్వం అన్న నినాదం ప్రజల్లోకి బలంగా వెళ్ళిపోయింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎక్కువగా డ్యామేజ్ చేసేది ఈ స్లొగన్స్. తాజాగా పయ్యావుల కేశవ్ చేసిన.. రాష్ట్రానికి వైసీపీ హానికరం అనే నినాదం కూడా.. ఓ రేంజ్ లో ప్రభావం చూపడం ఖాయం అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## ఆ నాలుగు సీట్ల కోసం
# 40 మంది పోటీ

**విజయవాడ, ఫిబ్రవరి 22, (లక్ష్యం న్యూస్ ):**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి రాజ్యసభ వైపు మళ్లింది. వచ్చే జూన్ నెలలో ఖాళీ కాబోతున్న నాలుగు స్థానాలు అటు ఢిల్లీలోనూ, ఇటు అమరావతిలోనూ వేడి పుట్టిస్తున్నాయి. రాష్ట్ర అసెంబ్లీలో కూటమికి ఉన్న తిరుగులేని బలంతో ఈ నాలుగు స్థానాలు ఏకగ్రీవం కావడం ఖాయం. అయితే, ఆ సీట్లు ఎవరికి దక్కుతాయి? అధినేతల మనసులో ఉన్న ఆ అదృష్టవంతులు ఎవరు? అన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నకూటమిలోని మూడు పార్టీల మధ్య ఇప్పటికే ఒక అవగాహన కుదిరినట్లు తెలుస్తోంది. మొత్తం 4 స్థానాల్లో టీడీపీ 2, జనసేన 1, బీజేపీ 1 చొప్పున పంచుకోబోతున్నాయి. వైఎస్సార్సీపీకి చెందిన అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వానీ సీట్లు ఖాళీ అవుతుండడంతో ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కసరత్తు వేగవంతమైంది.టీడీపీకి దక్కే రెండు స్థానాల్లో ఒకటి ప్రస్తుత సభ్యుడు సానా సతీష్ కు దాదాపు ఖాయమైనట్లే కనిపిస్తోంది. ఇక మిగిలిన ఒక్క సీటు కోసం అమరావతిలో భారీ ఎత్తున లాబీయింగ్ జరుగుతోంది. పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్ నేత యనమల రామకృష్ణుడు, క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే వర్ల రామయ్య ఈ రేసులో ముందున్నారు. పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న టీడీ జనార్ధన్ పేరు కూడా పరిశీలనలో ఉంది. వీళ్లు కాకుండా పలువురు యువకులు కూడా రాజ్యసభ సీటు ఆశిస్తున్నారు. 2024 ఎన్నికల్లో సోషల్ మీడియా బాధ్యతలు చూసి, పార్టీ గెలుపుకు దోహదపడిన చింతకాయల విజయ్ కూడా సీటు ఆశిస్తున్నారు. ఇక లోకేశ్ స్నేహితుడు కిలారి రాజేష్ పేరు కూడా వినిపిస్తోంది. మరోవైపు పార్టీ అంతర్గత వ్యవహారాల్లో కీలకంగా ఉండే సురేశ్ కోనేరు పేరు కూడా అమరావతిలో వినిపిస్తోంది. అంతేకాక భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ కూడా సీటు ఆశిస్తున్నారు.ఇక జనసేన కోటాలో ఒక సీటు ఉండటంతో ఆశావహుల జాబితా చాంతడంత ఉంది. ఇటు పవన్, అటు చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ పేరు దాదాపు ఖాయమైందనే ప్రచారం చాలారోజులుగా వినిపిస్తోంది. అయితే ఇప్పుడు పవన్ కల్యాణ్ ఆలోచన మారినట్లు సమాచారం. సినిమా ఇండస్ట్రీ నుంచి ఓ ప్రముఖుడిని రాజ్యసభకు పంపించే ఆలోచనలో పవన్ కల్యాణ్ ఉన్నట్టు సమాచారం. ఒకవేళ అది జరగకపోతే? పార్టీ గళాన్ని వినిపిస్తున్న వేములపాటి అజయ్ కుమార్ లేదా పార్టీ కోసం త్యాగాలు చేసిన ఇతర సీనియర్ నేతల పేర్లు కూడా పరిశీలించే అవకాశం ఉంది.ఇక బీజేపీ తన సీటును సామాజిక సమీకరణాలకు వేదికగా మార్చుకోబోతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ విషయంలో అండగా నిలిచిన మందకృష్ణ మాదిగ పేరు దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటికే అగ్రనాయకత్వం ఆయనతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. మందకృష్ణకు టీడీపీ, జనసేన కూడా సంపూర్ణ మద్దతు తెలిపినట్లు సమాచారం.జూన్ లో పదవీకాలం ముగుస్తున్నప్పటికీ, ముందస్తుగానే అభ్యర్థులను ఖరారు చేసి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలని కూటమి భావిస్తోంది. ఫిబ్రవరి ఆఖరులో లేదా మార్చి మొదటి వారంలో ఈ పేర్లపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి ఈ నాలుగు సీట్ల కేటాయింపు కూటమిలోని అంతర్గత సమీకరణాలను, భవిష్యత్తు రాజకీయాలను ప్రతిబింబించబోతోంది.

# రాజకీయాలకు అతీతంగా లోకేశ్

**విజయవాడ, ఫిబ్రవరి 22, (లక్ష్యం న్యూస్ ):**
ప్రస్తుత రాజకీయాల్లో పార్టీల మధ్య వైరం, విమర్శలు సర్వసాధారణం. కానీ, ప్రజాప్రతినిధి అంటే కేవలం తన పార్టీ వారికి మాత్రమే కాదని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలిచేవాడే నిజమైన నాయకుడని మంత్రి నారా లోకేష్ మరోసారి నిరూపించారు. రాజకీయ రంగులు చూడకుండా, మానవత్వమే పరమావధిగా ఆయన స్పందించిన తీరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వీరాభిమాని, సోషల్ మీడియాలో ఆ పార్టీ తరపున చురుగ్గా ఉండే భాస్కర్ అనే యువకుడి తండ్రి ఇటీవల ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన తండ్రిని కాపాడుకోవడానికి భాస్కర్ తన వద్ద ఉన్న శక్తినంతా ధారపోశాడు. అయితే, వైద్య ఖర్చులు భారమవ్వడంతో ఆందోళన చెందిన అతను, నిస్సహాయ స్థితిలో తన పార్టీ అధినేత వైఎస్ జగన్‌తో పాటు మంత్రి నారా లోకేష్‌ను కూడా ట్యాగ్ చేస్తూ ఎక్స్ వేదికగా సాయం కోరాడు.భాస్కర్ ట్వీట్ చూసిన వెంటనే మంత్రి లోకేష్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించారు. అతను తనను గతంలో ఎంతగా విమర్శించాడు లేదా ఏ పార్టీకి చెందినవాడు అనే విషయాలను పక్కన పెట్టి, ఒక సాటి మనిషి ప్రాణం కాపాడటమే ముఖ్యం అని భావించారు. “మీ నాన్నగారికి జరిగిన ప్రమాదం గురించి విని బాధపడ్డాను భాస్కర్. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. మా టీమ్ మిమ్మల్ని సంప్రదించి అవసరమైన సహాయం అందిస్తుంది” అంటూ భరోసా ఇచ్చారు.చెప్పినట్లుగానే లోకేష్ తన వ్యక్తిగత బృందాన్ని రంగంలోకి దింపారు. వెంటనే బాధితుడి కుటుంబాన్ని సంప్రదించి, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. ఒక వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు, టీడీపీ ప్రధాన కార్యదర్శి, మంత్రి స్థాయి వ్యక్తి స్వయంగా ఫోన్ చేయించి సాయం చేయడం రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగించింది.ఈ ఘటన నారా లోకేష్‌లోని పరిణతి చెందిన నాయకత్వ లక్షణాలను తెలియజేస్తోంది. ఎన్నికల సమయంలో విమర్శలు ఉండవచ్చు, కానీ కష్టం వచ్చినప్పుడు మాత్రం అందరూ ఒక్కటే అనే సంకేతాన్ని ఆయన ఇచ్చారు. ప్రభుత్వం అనేది అందరిది అని, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ఉండటమే తమ ప్రాధాన్యత అని ఆయన నిరూపించారు. సోషల్ మీడియాలో దూషణలు చేసుకునే కార్యకర్తలకు, నాయకులు ఒకరికొకరు ఎలా గౌరవించుకుంటారో, ఎలా సాయం చేసుకుంటారో ఈ ఘటన ఒక కనువిప్పులా నిలిచింది.లోకేష్ చేసిన సహాయానికి భాస్కర్ చలించిపోయాడు. “థ్యాంక్యూ నారా లోకేష్ అన్నగారు.. పార్టీ చూడకుండా మా నాన్న గారి పరిస్థితిని చూసి ఒక అన్నలా సహాయం చేయడానికి ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు” అంటూ తిరిగి ట్వీట్ చేశాడు. ఆపద సమయంలో పార్టీ జెండాలు కాదు, మనిషికి మనిషి తోడవ్వడమే ముఖ్యమని అతను కూడా గ్రహించాడు.నారా లోకేష్ చేసిన ఈ చిన్న సాయం ఒక కుటుంబానికి కొండంత అండగా నిలిచింది. పదవులు వస్తుంటాయి, పోతుంటాయి కానీ ఇలాంటి మానవీయ విలువలే నాయకుడిని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబెడతాయి. రాజకీయాల కంటే మానవత్వం గొప్పదని చాటిచెప్పిన లోకేష్ స్పందన నిజంగా అభినందనీయం. ఈ తరహా రాజకీయ సంస్కృతి రాష్ట్రంలో ఆరోగ్యకరమైన వాతావరణానికి నాంది పలుకుతుందని ఆశించవచ్చు

## ప్రకాశం జిల్లా వ్యాప్తంగా
# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ప్రకాశం (లక్ష్యం న్యూస్ ):
ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు అరగంట ముందుగానే చేరుకోవాలని కఠిన ఆదేశాలు జారీ చేసారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించేది లేదని విద్యాశాఖ స్పష్టం చేసింది. మార్చి 24వ తేదీ వరకు నిరంతరాయంగా ఇంటర్ పరీక్షల షెడ్యూల్ కొనసాగనుంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 31 పరీక్షా కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసారు. మొదటి మరియు రెండో ఏడాది కలిపి మొత్తం 17,327 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P.
and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO